ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మహబూబ్‌నగర్
సోమవారం 21, ఆగస్టు 2017, పేజీలు 16



చిరుతల కలకలం

- చాకలిపల్లిలో చిరుత దాడిలో ఆవు, మేక మృతి

16





మామిడి తోటలో చిరుత పులులు సంచరించినట్లుగా వాటి పాద ముద్రలను చూపిస్తున్న కొంగళి జంగయ్య

రెండ్రోజులన్నారు..
నెలలైనా ఇవ్వడం లేదు

- సీసీ రోడ్ల బిల్లుల బకాయిలపై బావురుమంటున్న నేతలు
- 1,520 పనులకు రూ.400 కోట్ల నిధులు మంజూరు
- 80 శాతం ఉపాధి, 20 శాతం ఎమ్మెల్యేల డబ్బులతో నిర్మాణం
- జిల్లాలో వందల కోట్ల బకాయిలు
- ఒక్కో చోట ఒక్కో విధంగా మంజూరు

9

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో నిర్మించిన సీసీ రోడ్లకు బిల్లులు రాకపోవడంతో నేతలు బావురుమంటున్నారు. పనులు పూర్తయిన రెండ్రోజుల్లో డబ్బులిస్తామని చెప్పగా, ఐదు నెలలైనా ఇవ్వడం లేదని వాపోతున్నారు. గడువు తరుముకొస్తుందని చెప్పడంతో ఉరుకులు పరుగుల మీద అప్పులు చేసి మరీ పనులు పూర్తి చేశామని, ఇసుక దొరకకుంటే అధిక ధరకు తెచ్చి నిర్మాణం చేపట్టామని అంటున్నారు. కొందరికి 25 శాతం డబ్బులు రాగా, మరికొందరికి 50 శాతం వచ్చాయి. అసలుకే రానివారు లబోదిబోమని నెత్తీనోరు బాదుకుంటున్నారు.

- మహబూబ్‌నగర్



వెన్నచేడ్‌లో నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్డు
(పాత చిత్రం)

అయోమయం

- నేటి నుంచి ప్రథమ సంవత్సరం మెడికల్ తరగతులు ప్రారంభం
- పూర్తికాని వసతి గృహ భవన నిర్మాణాలు
- ఎక్కడ ఉండాలోనని విద్యార్థుల్లో ఆందోళన
- మల్లగుల్లాలు పడుతున్న ప్రభుత్వ మెడికల్ కళాశాల అధికారులు

8,9లో



నిర్మాణంలో ఉన్న వసతి గృహ భవన సముదాయం

ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. ప్రస్తుతం ప్రథమ సంవత్సరం పూర్తయి, ద్వితీయ సంవత్సరంలోకి అడుగు పెట్టనున్న విద్యార్థులకు మాత్రమే సరిపోను వసతి గృహాలు కళాశాలలో ఉన్నాయి. నేటి నుంచి కొత్తగా ప్రథమ సంవత్సరం సంవత్సరం తరగతులు కూడా ప్రారంభం కానుండడం, వారు ఉండేందుకు వసతి గృహాల నిర్మాణాలు పూర్తికాకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఏం చేయాలోనని మెడికల్ కళాశాల అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు.

- మహబూబ్‌నగర్(వైద్యవిభాగం)

అంబేద్కర్ సిద్ధాంతమే దిక్సూచి



పాట పాడుతున్న గద్దర్

- ప్రొఫెసర్ కంచె ఐలయ్య
- పేదల బతుకుల్లో మార్పేది?
- ప్రజాగాయకుడు గద్దర్
- ప్రజలకు టీ-మాస్ అండ
- తమ్మినేని వీరభద్రం

(వార్త మెయిన్‌లో..)

మాట్లాడుతున్న కంచె ఐలయ్య



శ్రమే ఆమె ఆయుధం

- మహిళా సంఘం అండతో ఉపాధి
- అయినవాళ్లు లేకున్నా ధైర్యంతో ముందుకు
- ఇస్త్రీ చేస్తూ జీవనం సాగిస్తున్న వెంకటమ్మ

తరుణి

ఏదైనా ఓ పని చేసుకోవాలంటే ఆర్థికంగా సహకారం అవసరం.. అదీ లేకపోతే పెద్దలు సంపాదించిన ఆస్తులైనా ఉండాలి.. కానీ ఆమెకు అవేమి అడ్డు కాలేదు.. ఆస్తులు ఏం లేని ఆ మహిళ స్వశక్తినే నమ్ముకుంది.. అయినవాళ్లెవరూ లేకున్నా మొండి ధైర్యంతో ముందుకు సాగింది.. సమాజంలో తలెత్తుకు బతకాలని నిశ్చయించుకుంది.. మరో మహిళ పరిచయంతో మహిళా సంఘంలో సభ్యురాలుగా చేరి సొంతంగా ఉపాధి పొందిన పట్టణానికి చెందిన కె.వెంకటమ్మపై ఈ వారం ప్రత్యేక కథనం..

పాలమూరు : ఎనిమిదేళ్ల వయసులోనే తల్లిదండ్రులు చనిపోవడంతో తన చెల్లి బాధ్యతలు తీసుకోవాల్సి వచ్చింది. వారి చిన్నాన్న వద్ద పెరిగి పెద్ద అవుతున్న సమయంలో ఏదైన ఒకపని సొంతంగా నేర్చుకుని బతకాలి, ఒకరికి భారం కాకూడదని నిశ్చయించుకుంది. హైదరాబాద్‌లో ఉన్న బంధువుల వద్దకు వచ్చి ఇస్త్రీ చేయడం నేరుకుంది. తను ఎక్కడ ఉంటే అక్కడ పని చేస్తూనే జీవించింది. ఎవరికీ భారం కాలేదు. ఆమె ఎదుగుదల చూసి మురిసిపోయిన చిన్నాన్న సంబంధం చూసి పెళ్లి చేశాడు. మెట్టినింట్లోనూ తనకు తెలిసిన పని చేసి కుటుంబానికి అండగా నిలబడుతోంది. మహిళా సంఘంలో సభ్యురాలిగా ఉన్నందున మొదట రూ.10వేల రుణం లభించింది. తీసుకున్న రుణాన్ని పూర్తిచేసి కొత్తగా రూ.20వేలు రుణం తీసుకునేందుకు అర్హత సాధించింది. జిల్లా కేంద్రంలో ఇస్త్రీ చేసుకుంటూ జీవిస్తోంది. ఇంటింటికి తిరిగి దుస్తులు తెచ్చుకోవడం.. సమయానికి వాటిని ఇస్త్రీ చేసి తిరిగి ఇచ్చేయడం అలవాటు చేసుకుంది. రెగ్యులర్‌గా ఫోనX చేసి మరీ ఇస్త్రీ కోసం ఆమెకు దుస్తులు పట్టణంలోని పలువురు ఇస్తున్నారంటే వెంకటమ్మ పనితీరు ఏపాటిదో అర్థమవుతోంది.

సంఘం సహకారం మరువలేనిది : వెంకటమ్మ

డబ్బు అవసరమైతే ఎవరిని అడగాలి, అప్పు ఎక్కడ తెచ్చుకుని ఎలా తీర్చాలనే ఆలోచనలు మెదులుతుండేవి. మహిళా సంఘం సహకారంతో ఆ తంటాలు తప్పాయి. మాకు సొంత ఇల్లు లేదు. ఇద్దరు పిల్లలు ఉన్నారు. మావారు కూలీకి ఆటో నడుపుతుంటాడు. కుటుంబానికి ఆసరాగా ఉండాలనే పెళ్లాయ్యాక కూడా ఇస్త్రీ పని చేస్తున్నా. నెలకు ఇల్లు, షాపు కిరాలే రూ.4వేలు అవుతుంది. బొగ్గులు, కరెంట్ ఖర్చులకు మరో రూ.2వేలు ఖర్చవుతుంది. అవన్నీ పోనూ రోజుకు రూ.200 కూలి పడుతుంది.



నేటి నుంచి రఘుప్రేమతీర్థుల ఆరాధనోత్సవాలు



ఆలయంలో విగ్రహాల సమూహం

ఆధ్యాత్మికం

నారాయణపేట : కొలిచిన వారికి కొంగు బంగారంగా నిలుస్తున్న నర్సాచల శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం నుంచి శ్రీరఘుప్రేమతీర్థుల ఆరాధనోత్సవాలు నిర్వహించనున్నారు. ఆ విశేషాలు స్వామివారి భక్త బృందం, అర్చకులు ఇట్టిగి కృష్ణమూర్తి ఆచార్య, జనార్దనX రావు మాటల్లోనే.. పూర్వకాలం నుంచి వ్యాస రాయులచే ప్రతిష్ఠించబడిన ఆంజనేయుడు పూజలందుకుంటుండగా ఈ ఆలయ సమూహంలోనే 1975లో వైశాఖ శుద్ధ తదియ అక్షయ తృతీయ పర్వదినాన నర్సాచలంలో గ్రామ సర్పంచX కిషనX రావు(మద్వారావ్)లు స్వామి వారి ఆలయాన్ని నిర్మించి ఘనంగా ప్రతిష్ఠింపజేశారు. అప్పట్లో ఈ ప్రతిష్ఠాపన వేడుకలు ఇట్టిగి అనంతచార్యులు, ముత్తిగి శ్రీకరచార్యులు, వలకొండ ఆచార్యులు శాస్త్రోక్తంగా బ్రాహ్మణ పురోహితుల వేద మంత్రోశ్చారణల మధ్య నిర్వహించారు. ఈ ఆలయ ప్రాంగణంలో శ్రీదేవి, భూదేవి సహిత వెంకటేశ్వరస్వామి, శ్రీరఘుప్రేమ తీర్థుల బృందావనం, ఆంజనేయ స్వామి విగ్రహాలు ఉన్నాయి. నాటినుంచి నేటి వరకు నిత్యపూజలు చేస్తున్నాం. ఆధ్యాత్మిక దివ్యక్షేత్రంగా విరాజిల్లుతుంది. నేటి నుంచి మూడ్రోజుపాటు కూడ్లి అక్షోభ్యతీర్థ మఠాదీశులు శ్రీరఘుప్రేమ తీర్థస్వాముల వారి ఆరాధనోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సేవా సమితి, శిష్య బృందం అన్ని ఏర్పాట్లను చేపట్టింది. ఈ సందర్భంగా ఆలయాన్ని ముస్తాబు చేశారు. సోమవారం ఉదయం స్వామి వారికి పుష్పాలంకరణ, పల్లకిసేవ, మహా నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. మంగళవారం మద్వారాధ ఉత్సవాలను పురస్కరించుకొని ప్రత్యేక పూజలతో పాటు మహా రథోత్సవం తదితర విశేష కార్యక్రమాలు, సాయంత్రం 4గంటలకు ప్రముఖ సంగీత విధ్వాంసుడు రాయిచూర్‌కు చెందిన శేషగిరి హరిదాసుల గాన కచేరి ఉంటుంది.

చిత్రకళా ప్రదర్శనను సందర్శించిన ఎమ్మెల్యే

చిత్ర ప్రదర్శనను తిలకిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్



మహబూబ్‌నగర్ విద్యావిభాగం : జిల్లా కేంద్రంలోని న్యూటౌనX లో గల ఫ్రెండ్స్ కాంప్లెక్స్‌లో హిందీ ఉపాధ్యాయురాలు రూప చిత్రీకరించి ఏర్పాటు చేసిన చిత్రకళా ప్రదర్శనను ఆదివారం ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా చిత్రకళాకారిణి రూపను ఆయన అభినందించారు. పాలమూరులో కూడా ఇంత అద్భుత చిత్రకళాకారులు ఉండడం మనకు గర్వకారణమన్నారు. చిత్రకళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మనX రాజేశ్వర్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మనX రాజేశ్వర్, సింగిల్ విండో అధ్యక్షుడు కొరమోని వెంకటయ్య, నాయకులు శివకుమార్, బాలకృష్ణ, భీంపల్లి శ్రీకాంతX తదితరులు పాల్గొన్నారు.

'పాత పెన్షనX విధానాన్ని అమలు చేయాలి'

లీడర్ వాయిస్

హన్వాడ : ఉపాధ్యాయ ఉద్యోగులకు పాత పెన్షనX విధానాన్ని అమలు చేయాలని సీపీఎస్ డివిజనX అధ్యక్షుడు కడ్తాల పరమేశ్వర్ కోరుతున్నారు. ఈ విషయమై ఆయన మాటల్లోనే.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కరించాలి. కొత్త పించనX విధానంతో ఉద్యోగి పదవి విరమణ చేసిన తర్వాత అనాథగా మారే పరిస్థితి ఉంటుంది. ఎన్ని రకాలుగా నిరసనలు తెలిపినా పట్టించుకోకపోవడం దారుణం. సామూహిక సెలవు ప్రకటించి మా నిరసన తెలియజేస్తాం. 2004కు ముందు ఉన్న విధానంతో పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు పించనX తో పాటు ఇతర సౌకర్యాలు ఉన్నాయి. కొత్త విధానంతో పించనX లేక వృద్యాప్య వయస్సులో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఏర్పాడ్డాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై పునరాలోచించి పాత విధానాన్ని కొనసాగించాలి.



పరమేశ్వర్

బీసీ విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడిగా కేశవులు

గండీడ్ : బీసీ విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడిగా ఆర్.కేశవులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం స్థానికంగా బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు కటికె రాము ఆధ్వర్యంలో మండల కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా వి.వెంకటయ్య, ఎం.సురేందర్‌గౌడ్, వి.మాసయ్య, ప్రధాన కార్యదర్శులుగా కె.శ్రీనివాస్‌గౌడ్, బి.సాయిలు, ఎస్.శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శులుగా హెచ్X .ఎల్లయ్య, వి.కేశవులు, హెచ్X .శ్రీను, ఎస్.కె.సల్మాన్X పాషా, కె.వెంకటేష్, జె.దస్తయ్యగౌడ్, జి.శ్రీను, వి.తిరుపతయ్యలు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హన్వాడ మండల కార్యదర్శుల నెంబర్లు

గుడ్డి మల్కాపూర్	9581598168
వేపూర్	9505015454
కొత్తపేట్	9441030527
సల్లోనిపల్లి	7842949108
మునిమోక్షం	9505528829
బుద్దారం	9582394810
టంకర	9581598168
పొనగట్టుపల్లి	8106750019

హన్వాడ మండల అధికారుల నంబర్లు

తహసీల్దార్	9000101448
ఎంపీడీఓ	8008901009
ఎస్సై	9490619630
విద్యుత్X శాఖ ఏఈ	9440813462
వ్యవసాయ శాఖ ఏఓ	7288894301
ఏఈ పీఆర్	9440296836
ఎంఈఓ	9441251313
ఆయుర్వేదిక్ డాక్టర్	9440770070
ఏపీఎం	8790990669
ఏపీఓ	7095504061
ఇరిగేషన్ ఏఈ	9494268002
వాటర్‌గ్రిడ్ ఏఈ	7995660183
ఆర్‌ఎంబీ ఏఈ	9440819271
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	7995660181

గండీడ్ మండల అధికారుల నెంబర్లు

ఎంపీడీఓ	9949995465
తహసీల్దార్	9100901419
ఎంఈఓ	9490501256
ఎస్ఐ	9440627266
వ్యవసాయ అధికారి	7288894664
ఏపీఎం	9177303893
ఏపీఓ	7095505237
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	8886332085
ఎఫ్ఎస్ఓ	9490019169

మ. నగర్ మండల అధికారుల నెంబర్లు

తహసీల్దార్	9100901417
ఎంపీడీఓ	8008901021
ఎస్సై	9440795708
వ్యవసాయ ఏడీ	7288894300
ఎంఈఓ	9490411969
విద్యుత్X ఏఈ	9440813890
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	7995660171
ఆర్‌అండ్ బీ ఏఈ	9440819260
ఐబీ ఏఈ	9701375933
ఏపీఎం	8790990653

చినుకుపడితే చిత్తడే

- చిన్నపాటి వర్షానికే టంకర గ్రామంలో బురదమయమైన రోడ్లు

టంకర (హన్వాడ) : మండలంలో రెండ్రోజుల క్రితం కురిసిన చిన్నపాటి వర్షానికే రోడ్లు చిత్తడిగా మారాయి. పలు గ్రామాల్లో ఇటీవల సీసీరోడ్లు వేసినా మరికొన్ని ప్రాంతాల్లో మట్టిరోడ్లు ఉండడంతో గుంతల్లో నీరు నిలిచి బురదమయంగా మారాయి. వర్షం కురిస్తే అటుగా వెళ్లలేని దుస్థితి ఏర్పడింది. అంతేకాక బురదలో నడవాలంటే ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. కొన్నిసార్లు బురదలో జారి పడి ఇబ్బందులు పడ్డామని స్థానికులు వాపోతున్నారు. స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, దీనిపై దృష్టిపెట్టి బురద లేకుండా చూడాలని వారు కోరుతున్నారు. వేపూర్ లాంటి పెద్ద గ్రామాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. సీసీరోడ్లు లేక చిన్నపాటి వర్షానికే ఇలా మారితే మా పరిస్థితి ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి రోడ్లను మరమ్మతు చేయాలని ప్రజలు కోరుతున్నారు.





బురదలో ఇబ్బందిపడుతూ సైకిల్‌పై నీటిని తీసుకెళ్తున్న గ్రామస్థుడు



రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

'రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివి'

గండీడ్ : మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివని ఎంపీపీ శాంతిరంగ్య అన్నారు. ఆదివారం రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా మండలంలోని మహ్మదాబాద్ గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఎంపీపీ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అట్టడుగు ప్రజానికానికి రాజీవ్ కుటుంబం ఎన్నో సేవలు అందించి అభివృద్ధి పనులు చేపట్టిందన్నారు. రాజీవ్‌గాంధీ ప్రజాసంక్షేమానికి ఎనలేని కృషి చేశారన్నారు. అలాంటి వ్యక్తి జయంతిని నిర్వహించుకోవడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్X యాదయ్య, కో-ఆప్షన్X ఎస్‌కె రహీం, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అనంతయ్యగుప్త, న్యాయవాది ఇ.రాములు, నాయకులు బాషా, కృష్ణయ్య, లక్ష్మయ్య ఉన్నారు.

సీసీరోడ్ల బిల్లులకు మోక్షమెప్పుడో..?

- పనులు పూర్తయి ఐదు నెలలైనా డబ్బుల్లేవ్
- వడ్డీలకు తెచ్చి పెట్టామంటున్న కాంట్రాక్టర్లు

హన్వాడ : ఉపాధి హామీ పథకం నిధులతో వేసిన సీసీరోడ్ల బిల్లులు రాక కాంట్రాక్టర్లు లబోదిబోమంటున్నారు. 2016-17 ఆర్థిక సంవత్సరం ముగింపులో మండలానికి దాదాపుగా రూ. 2కోట్ల నిధులు మంజూరయ్యాయి. మార్చి నెల చివరి వారంలో సీసీ రోడ్ల నిర్మాణం చేసిన వారికి నెలలో బిల్లులు మంజూరు చేస్తామని అధికారులు చెప్పినా నేటికీ పూర్తిస్థాయిలో డబ్బులు కాలేదని కాంట్రాక్టర్లు వాపోతున్నారు. కొందరికి మాత్రమే మంజూరైనా అందులో సగం మాత్రమే డబ్బులు వచ్చాయని, మార్చి తర్వాత నిర్మాణాలు చేసిన వారికి ఇప్పటికీ ఒక్క రూపాయ కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీలతో పాటు పలువురు ముఖ్య నాయకులు ఈ పనులు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా విడుదల చేసిన నిధులతో పనులు చేసి నెలలు గడుస్తున్నా ఎందుకు బిల్లులు పంపిణీ కావడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని నిధులు వచ్చేలా చూడాలని కాంట్రాక్టర్లు కోరుతున్నారు. పనులు చేయడానికి డబ్బులు వడ్డీలకు తీసుకువచ్చామని, ఆలస్యం అవుతున్నకొద్ది వడ్డీ పెరిగిపోతుందని, వెంటనే బిల్లులు మంజూరు చేయాలని విన్నవించుకుంటున్నారు. మరికొన్ని రోజులు ఇలాగే ఆలస్యం అయితే వడ్డీలు చేతుగుంటా చెల్లించే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బిల్లులు త్వరలో వస్తాయి : శ్రీనివాసుగౌడ్, ఏఈ

మండలంలో సీసీ రోడ్లు నిర్మించిన కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరలో రానున్నాయి. ప్రస్తుతానికి 10శాతం నిధులు వచ్చాయి. మిగితా డబ్బులు కూడ త్వరలో మంజూరి అవుతాయి.

అప్పులు తెచ్చి పెట్టాం : రాఘవులు, కాంట్రాక్టర్

సీసీ రోడ్ల పనులు పూర్తి చేసేందుకు అప్పులు తెచ్చాం. బిల్లుల మంజూరు ఆలస్యం అవుతుండడంతో అప్పులు తెచ్చిన డబ్బులకు వడ్డీలు పెరుగుతున్నాయి. చేతిగుంటా చెల్లించే పరిస్థితి ఏర్పడింది. కొన్ని వచ్చినా మిగతావి కూడా మంజూరు చేయాలి.




హన్వాడలో వేసిన సీసీ రోడ్డు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 3



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యా విషయాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. ప్రేమ బెడిసి కొట్టే అవకాశం ఉంది. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. పొదుపు పథకాలు, పెట్టుబడుల విషయంలో ఆచితూచి ముందడుగు వేయండి.




వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. బదిలీ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. కార్యాలయంలో కొంత అసౌకర్యానికి గురవుతారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.



మిథునరాశి: (మే21-జూన్21): విద్యార్థులు లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాల్సి ఉంటుంది. వాహనాల కారణంగా అసౌకర్యానికి గురవుతాయి. రిప్రజెంటేటివ్‌లు, ఏజెంట్లకు శ్రమాధిక్యం. సమావేశాల్లో మాటపడాల్సి వస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులకు అటంకాలు కలిగే అవకాశం ఉంది. డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు. రుణప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఖర్చులు అదుపులో పెట్టుకోవాలి.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): మనసును ఏదో వెలితి బాధిస్తుంది. చేపట్టిన పనులకు ఆటంకాలు ఎదురువుతాయి. కొత్తగా చేపట్టే పనుల ప్రారంభాన్ని వాయిదా వేయండి. అన్ని విషయాల్లో శ్రమాధిక్యం తప్పకపోవచ్చు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో అవాంతరాలు ఎదురవుతాయి. దీర్ఘకాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రహస్య సమాచారం అందుకుంటారు.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మ్యూచువల్ ఫండ్స్, బ్యాంక్ డిపాజిట్లు, పొదుపు పథకాల వ్యవహారాలకు అనుకూల సమయం కాదు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాల్లో అనుకోని చికాకులు ఎదురవుతాయి. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. గౌరవ, ప్రతిష్ఠలకు భంగం కలిగే అవకాశం ఉంది. సంకల్ప సాధనకు పట్టుదలతో కృషి చేస్తారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రణాళిక లోపించడం వల్ల లక్ష్యాలు సాధించలేకపోతారు. న్యాయపరమైన వివాదాలకు ఆస్కారం ఉంది. సమావేశాలు, చర్చలు, వ్యూహరచనలకు అనుకూలం. విద్యార్థులకు శుభప్రదం.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆస్పత్రులు, బ్యాంకులు, చిట్‌ఫండ్‌లు, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ఆర్థికంగా నిరుత్సాహకరం. గ్రాట్యుటీ, బీమా, పింఛన్X వ్యవహారాలు కొలిక్కి వస్తాయి. బాధాకరమైన సమాచారం అందుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఆర్థిక విషయాల్లో భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వేడుకల్లో ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నష్టాలు తప్పకపోవచ్చు. సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వ్యవసాయం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. విందుల్లో పరిమితి పాటించాలి. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు. ఆస్పత్రులు సందర్శించాల్సి రావచ్చు.


-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పాముకాటుతో ఇద్దరి మృతి

- అన్నదమ్ముల మరణంతో నర్సింగాపురంలో విషాదచాయలు



పాముకాటుతో చనిపోయిన హరికృష్ణ



మహేష్ మృతదేహం

మదనాపురం: పాముకాటుకు గురై అన్నదమ్ములు మరణించిన సంఘటన వనపర్తి జిల్లా మదనాపురం మండలం నర్సింగాపురం గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. గ్రామాకి చెందిన హరికృష్ణ(10), మహేష్(8) స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 4, 3వ తరగతులు చదువుతున్నారు. వారి తల్లిదండ్రులు ఆశన్న, ఈశ్వరమ్మ బతుకుదెరువు కోసం వలస వెళ్లడంతో నాయనమ్మ దగ్గరే ఉంటున్నారు. ఆదివారం అర్థరాత్రి హరికృష్ణ తనకు పాము కాటు వేసిందని బాబాయికి చెప్పాడు. దీంతో వనపర్తి జిల్లా ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించి అక్కడే చనిపోయాడు. మృతదేహాన్ని ఆటోలో ఇంటికి ఉదయం 4కు తీసుకురాగా మహేష్ నోటినుంచి కూడా నురుగు వస్తుండడంతో వనపర్తి జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా ఉదయం 7కు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు గ్రామానికి చేరుకున్నారు. ఉన్న ఇద్దరు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని ఆ తల్లిదండ్రులు కలలుగన్నారు. అన్నదమ్ములిద్దరూ ఒకేసారి పాముకాటుకు మృతి చెందడంతో తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు. వారి మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా

సంఘటన స్థలానికి చేరుకున్న తహసీల్దార్ సింధూజ వారికి భూమి, ఇల్లు లేకపోవడంతో ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. కలెక్టర్ శ్వేతామహంతి ఆదేశాల మేరకు ఒక్కొక్కరికి రూ. 75వేల చొప్పున రూ.లక్షా, 50 వేల సహాయం ప్రభుత్వం తరపున అందిస్తామని తహసీల్దార్ తెలిపారు. తక్షణ సహాయంగా అంత్యక్రియల కోసం రూ.5వేలు అందజేశారు.

ఎమ్మెల్యే, నాయకుల పరామర్శ

ఒకే కుటుంబంలో ఇద్దరు అన్నదమ్ములు చనిపోయిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే వ్యక్తిగతంగా రూ. 10వేలు బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. ప్రభుత్వ ఎక్స్‌గ్రేషయాను త్వరగా అందేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. దేవరకద్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డోకూర్ పవన్‌కుమార్ రెడ్డి రూ. 10వేలు బాధిత కుటుంబానికి అందజేశారు. పరామర్శించిన వారిలో టీఆర్ఎస్, కాంగ్రెస్‌పార్టీల మండల అధ్యక్షులు కృష్ణయ్య యాదవ్, ఉమామహేశ్వర్‌రెడ్డి, భీంరెడ్డి, ప్రశాంత్, విజయేందర్‌రెడ్డి, వెంకటనారాయణ, జగదీష్, డాక్టర్ మోహన్ తదితరులు ఉన్నారు.

పాలమూరు ఎత్తిపోతల సాధనకు పార్టీలకతీతంగా పోరాటం

- పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ రాఘవాచారి
- హాజరైన మాజీ ఎమ్మెల్యేలు, సీపీఎం, సీపీఐ నాయకులు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు

షాద్‌నగర్‌టౌన్: పాలమూరు జిల్లా వాసుల గొంతు ఆరిపోకుండా.. రైతులకు సాగునీరందే విధంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల సాధనకు పార్టీలకతీతంగా ఉద్యమిద్దామని పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఎం.రాఘవాచారి పిలుపునిచ్చారు. పాలమూరు అధ్య యన వేదిక ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ శివదత్తా గార్డెన్స్‌లో ఆదివారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యేలు బక్కని నర్సింహులు, చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, సీపీ ఎం, సీపీఐ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రచారోద్యమ కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం రాఘవాచారి మాట్లాడుతూ నీళ్లు.. నిర్వాసితుల కోసం గత కొన్నేళ్ళుగా పోరాటం చేస్తున్నా ప్రభుత్వం లో చలనం లేదన్నారు. నల్గొండ జిల్లాకు న్యాయం చేస్తూ పాలమూరు జిల్లాకు మాత్రం ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తోందని ఆరోపించారు. ముఖ్యంగా జూరాల ప్రాజెక్ట్ నుంచి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఫేజ్-1గా చేపట్టాలని, శ్రీశైలం ప్రాజెక్ట్ నుంచి చేపట్టిన భాగాన్ని ఫేజ్-2గా కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగం చేసి భూముల ముంపు నివారించి రైతులకు కాపాడాలని డిమాండ్ చేశారు. పాలమూరు పథకంలో నార్లాపూర్ నుంచి డిండి పేరిట నీరు తరలించే పథకాన్ని వెంటనే ఆపాలని అన్నారు. చేవెళ్ళ నుంచి గోదావరి నీటిని షాద్‌నగర్ నియోజకవర్గంలోని లక్ష్మీదేవిపల్లికి తీసుకురాగల అవకాశాలను పరిశీలించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడతూ ప్రభుత్వం కృష్ణా, గోదావరి నీటిని అధికంగా నల్గొండ జిల్లాకు అందించేలా కృషి చేస్తున్నదని, వెనుకబడిన పాలమూరు జిల్లా రైతుల గోసను దృష్టిలో ఉంచుకుని పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని వెంటనే చేపట్టి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 10వేల కోట్లతో పూర్తయ్యే ఈ పథకం సర్వే నిమిత్తం 6వేల కోట్లను విడుదల చేసిందని గుర్తుచేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరు జిల్లాను విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎన్.రాజు, సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు బుద్దుల జంగయ్యలు మాట్లాడారు. సమావేశంలో వేదిక రాష్ట్ర కోశాధికారి టీజీ. శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యుడు రవీంద్రనాథ్, వైస్ ఎంపీపీ నరెందర్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, యాదవాచారి, బాబర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఒకేరోజు మూడిళ్లలో చోరీ

- 6 తులాల బంగారం, రూ.15 వేల నగదు అపహరణ



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ

అచ్చంపేట అర్బన్: నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని టీచర్స్‌కాలనీలో విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి బందగి ఇంట్లో అద్దెకుంటున్న రాజేందర్, గోపాల్, పక్కనే ఉన్న మల్లికార్జున్ ఇళ్లల్లో శనివారం అర్ధరాత్రి చోరీ జరిగింది. సీఐ రామకృష్ణ, ఎస్సై అనుదీప్‌ల వివరాల ప్రకారం ఇంటికి తాళం వేసి హైదరాబాద్‌లో ఉన్న బంధువుల ఇంటికి వెళ్ళడంతో దొంగలు ఇళ్ల తాళాలు పగలకొట్టి ఆర్టీసీ కండక్టర్‌రాజేందర్ ఇంట్లో బీరువా పగలకొట్టి 3 తులాల బంగారం, రూ. 15 వేల నగదు అపహరించారు. అదే భవనంలో గోపాల్ అనే వ్యక్తి బంధువుల ఇంటికి వెళ్ళడంతో దాంట్లో చొరబడి 2 తులాల బంగారు ఆభరణం, పక్కనే ఉన్న మల్లికార్జున్ ఇంట్లో బంగారు ఆభరణంను అపహరించారు. ఆదివారం ఉదయం అది గమనించిన ఇంటి యజమాని బందగి అద్దెకుంటున్న వారితో పాటు పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని పరిశీలించారు. జాగిలాలతో ఆధారాల కోసం గాలింపు చేపట్టారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనుదీప్ తెలిపారు.

మనస్తాపంతో మహిళ ఆత్మహత్య



లక్ష్మీదుర్గ మృతదేహం

బిజినేపల్లి : నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లికి చెందిన లక్ష్మీదుర్గ(25) అనే మహిళ కుటుంబ కలహాల కారణంగా మనస్తాపానికి గురై ఆదివారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్సై ప్రదీప్‌కుమార్ వివరాల ప్రకారం గుంటూరు జిల్లా రేపల్లె మండలం లంకినేనిదిబ్బకు చెందిన రవి అనే వ్యక్తి బిజినేపల్లిలో ట్రాక్టర్ల ట్రాలీ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నాడు. గత ఐదేళ్లుగా రవి కుటుంబం బిజినేపల్లిలో నివాసముంటోంది. ఆదివారం తెల్లవారుజామున భార్యాభర్తలు గొడవపడ్డారు. దీంతో మనస్తాపానికి గురైన లక్ష్మీదుర్గ ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలికి భర్త రవి, ఇద్దరు కూతుళ్లున్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసుదర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గేదె కడుపు నుంచి ప్లాస్టిక్, క్లాత్X తొలగింపు



ప్లాస్టిక్‌ను తొలగిస్తున్న పశువైద్యులు

పదర: నాగర్‌కర్నూల్ జిల్లా పదర మండలం పెట్రాల్‌చేన్ గ్రామంలో బర్రె నుంచి ప్లాస్టిక్, క్లాత్‌ను మండల పశువైద్యాధికారి మారుతి ఆధ్వర్యంలో ఆదివారం తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రాల్ చేన్ గ్రామానికి చెందిన మండ్లి లింగయ్య తన గేదె 30 రోజుల నుంచి మేత మేయడం లేదని తెలుపగా ప్రాథమికి చేసినా తగ్గలేదన్నారు. దీంతో రైతునుంచి పూర్తి వివరాలు తెలుసుకొని గేదె నుంచి దాదాపు 20 కిలోలకు పైగా ప్లాస్టిక్, క్లాత్‌ను సర్జరీచేసి బయటకు తీశామన్నారు. గేదె సురక్షితంగా ఉండడంతో యజమాని, సర్పంచ్, రైతులు పశు వైద్యాధికారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సర్జరీలో డాక్టర్‌తోపాటు అటెండర్ బాలీశ్వరయ్య, గోపాలమిత్ర దశరథ్‌లు ఉన్నారు.

‘2019లో బీజేపీదే అధికారం’

వనపర్తి అర్బన్: బీజేపీ 2019లో తెలంగాణంలో అధికారంలోకి వస్తుందని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భరత్‌గౌడ్ అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మోహన్‌యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశానికి భరత్X గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీజేవైఎం కార్యకర్తలంతా గ్రామీణ ప్రాంతాల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని వివరించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు అయ్యగారి ప్రభాకర్‌రడ్డి, మాజీ ఎమ్మెల్యే రావుల రవీందర్‌నాథ్‌రెడ్డి, మున్సిపలవైస్ చైర్మన్ బి.కృష్ణ, దళిత మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు రజనిరెగ్గి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయరణ, నాగభూషణంగౌడ్, నాయకులు మేర్వంరాజు, బుడ్డన్న, వెంకటేష్ సాగర్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

నిందితులను శిక్షించాలి

● బీజేవైఎం రాష్ట్ర స్టడీ సర్కిల్ కన్వీనర్ పాలాది రాంమోహన్

నవాబ్‌పేట: మండలంలోని ఆర్సీపూర్ గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు బాలస్వామిపై అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వెంకటయ్య వర్గీయులు అకారణంగా దాడి చేయడాన్ని నిరసిస్తూ బీజేవైఎం స్టడీ సర్కిల్ రాష్ట్ర కన్వీనర్ పాలాది రాంమోహన్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాంమోహన్ మాట్లాడుతూ మండలంలో అధికార పార్టీ నాయకులు వేధింపులు, దాడులకు పాల్పడుతున్నారని, వారిపై ఇప్పటికైనా పోలీసులు కేసులు నమోదుచేసి చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నా వద్దకు రూరల్ సీఐ రామకృష్ణ, ఎస్సై ప్రవీన్ కుమార్‌లు వచ్చి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో వారు ధర్నా విరమించారు. ధర్నాలో జడ్చర్ల, బాలానగర్, మిడ్జిల్ మండలాలకు చెందిన బీజేపీ అధ్యక్షులతో పాటు, మండల నాయకులు కొల్లి నర్సింహా, సత్యం, శివాజీ తదితరులున్నారు.

ఘనంగా చౌడమ్మ బోనాలు

జడ్చర్ల: చౌడమ్మ బోనాల పండుగను ఆదివారం జడ్చర్ల గ్రామ పంచాయతీలోని కావేరమ్మపేట వాసులు ఘనంగా జరుపుకున్నారు. కావేరమ్మపేట చావిడి మీదుగా, ప్రధాన రహదారి గుండా జడ్చర్లలోని చౌడమ్మ దేవాలయం వరకు మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకుని భారీ ఊరేగింపు చేశారు. అనంతరం బోనాలను అమ్మవారికి సమర్పించారు.

బోనాల ఉత్సవంలో పాల్గొన్న మంత్రి, మాజీ ఎమ్మెల్యేలు : కావేరమ్మపేటలో జరిగిన చౌడమ్మ బోనాలకు కావేరమ్మపేట చౌరస్తా వద్ద వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యేలు ఎర్రశేఖర్, మల్లురవిలు పాల్గొన్నారు. కార్యక్రమంలో నరసింహయాదవ్, షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాద్మిశివకుమార్, బాదేపల్లి మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ శ్రీశైలంయాదవ్, కోడ్గల్‌యాదయ్య, మురళీ, శంకర్‌నాయక్, శ్రీకాంత్, ఇమ్ము తదితరులు పాల్గొన్నారు.



మంత్రి లక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న జడ్చర్ల కళావేదిక సభ్యులు, చిన్నారులు

● కళాకారులంతా ఒకే వేదికను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం

● వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి

బాలభవన్ ఏర్పాటుకు కృషి

జడ్చర్ల: పట్టణంలో బాలభవన్ ఏర్పాటుకు కృషి చేస్తానని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి అన్నారు. పట్టణంలోని సత్యనారాయణస్వామి ఆలయ కల్యాణమండపంలో జడ్చర్ల కళావేదిక ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరై, మాట్లాడారు. కళాకారులకు వేదిక ఎంతో అవసరమని, అందరికి అనుకూలంగా ఉండే విధంగా కళాభవన్‌ను నిర్మిస్తామని అన్నారు. జానపద, సాంస్కృతిక, కూచిపూడి తదితర కళాకారులంతా కలిసి ఒకే వేదికగా జడ్చర్ల కళావేదికను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం జడ్చర్ల కళావేదిక ఆధ్వర్యంలో మంత్రి లక్ష్మారెడ్డికి శాలువకప్పి, జ్ఞాపికను అందించి, పూలమాలతో సన్మానించారు. అంతకుముందు పట్టణానికి చెందిన చిన్నారులు కూచిపూడి ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాద్మిశివకుమార్, జడ్చర్ల కళావేదిక సభ్యులు అయ్యన్న, వేణుగోపాల్, రంగంనాథం, రజినీకాంత్, బిందుమాధవి, శారద, వనజ, గోపాల్, నర్సిములు, వెంకటరమణ, దత్తుకుమార్, ప్రవీణ్, సంతోషిణి, సరళ, ప్రశాంతి, పద్మలీల, మంజుల తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీకి ఘన నివాళులు

నవాబ్‌పేట: దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివని, ఆయన చేపట్టిన సంస్కరణలే దేశాన్ని అభివృద్ధి బాట పట్టిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బంగ్లరవి అన్నారు. ఆదివారం రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా మాజీ ఎంపీపీ కిషన్ జీతో కలిసి, మండలంలోని సాకలిపల్లి గ్రామంలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు రాంచంద్రయ్య, శివకుమార్, మీర్యానాయక్, నర్సింహులు, రాజేష్, రమేష్, యాదయ్య, కుమార్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్‌లో: మండల కేంద్రం ముఖ్య కూడలిలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఆదిరమణారెడ్డి, నాయకులు ఆచారి, వెంకటేశ్వర్‌రెడ్డి, శంకర్ నాయక్, గంగయ్యయాదవ్, బిక్షునాయక్, నందీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్‌లో: రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు అల్వాల్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి సంపత్ కుమార్‌లు కేక్ కట్‌చేసి, వృద్ధులకు పండ్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయకులు గౌస్, రాజశేఖర్‌రెడ్డి, రాము గౌడ్, వెంకటేష్‌గౌడ్, శంకర్‌ముదిరాజ్, జహంగీర్, అబ్దుల్‌హుస్సేన్, హుస్మన్, రవి, రాజేష్‌కుమార్, వాజీద్, అశోక్ ఉన్నారు.

రాజాపూర్‌లో: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్‌గాంధీ 73వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో గోనెలరమేష్, విక్రమ్‌రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, లింగం, నసీర్‌బేగ్, యాదగిరి, వెంకటయ్య, శేఖర్, నాగరాజు, రాములు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్లలో: రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా ఆదివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు రాంచంద్రారెడ్డి కేకును కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మాలిక్ షాకీర్, గోప్లాపూర్‌యాదయ్య, నిత్యానందం, రేణుక, లత, అశోక్‌యాదవ్, సర్ఫరాజ్, హబీబ్, మినాజ్, బుర్లవెంకటయ్య, ఆనంద్ తదితరులున్నారు.

● ఇంటర్వ్యూ

మండలంలో 332 గొర్రెల యూనిట్లను పంపిణీ చేశాం

● మండల పశువైద్యాధికారి డాక్టర్ సుప్రియ



జడ్చర్ల : మండలంలో 332 గొర్రెల యూనిట్‌లను లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ సుప్రియ తెలిపారు. ఆదివారం 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె పలు అంశాలను వెల్లడించారు.

మండలంలో ఎంతమంది లబ్ధిదారులను ఎంపిక చేశారు?, ఎంతమందికి గొర్రెల యూనిట్‌లను పంపిణీ చేశారు.?

మండలంలో 1220 మంది లబ్ధిదారులను లక్కీడిప్ పద్ధతిలో ఎంపిక చేశాం. ఎంపిక చేసిన వారిలో ఇప్పటివరకు 332 యూనిట్‌లను పంపిణీ చేయడం జరిగింది.

ఏఏ గ్రామాలలో ఎన్ని యూనిట్‌లు పంపిణీ చేశారు.?

మండలంలోని గోప్లాపూర్‌లో 14 యూనిట్లు, నెక్కొండలో 35, లింగంపేటలో 31, గొల్లపల్లిలో 48, కోడ్గల్‌లో 22, కొండేడులో 24, ఆల్వాన్‌పల్లిలో 21, పెద్దపల్లిలో 60, ఖానాపూర్‌లో 57, బూర్గుపల్లి గ్రామంలో 20 యూనిట్‌లను పంపిణీ చేయడం జరిగింది.

క్లస్టర్ వారీగా వివరాలు.?

మండలంలో రెండు క్లస్టర్‌లుగా ఉన్నాయి. గోప్లాపూర్ నుంచి కొండేడు వరకు 174, ఆల్వాన్‌పల్లి నుంచి బూర్గుపల్లి వరకు 158 మంది లబ్ధిదారులకు యూనిట్‌లను పంపిణీ చేయడం జరిగింది.

గొర్రెలను ఎక్కడనుంచి కొనుగోలు చేశారు?

మండలంలో లబ్ధిదారులకు 332 యూనిట్‌లను పంపిణీ చేశాం. వీటన్నింటిని కర్ణాటక రాష్ట్రంలోని కొప్పళ జిల్లాలోని గంగావతి పరిసర ప్రాంతాలలో లబ్ధిదారులతో కలిసి కొనుగోలు చేశాం.

వినాయక ఉత్సవాలపై సమావేశం

జడ్చర్ల: పట్టణంలో నిర్వహించే వినాయక ఉత్సవాలపై ఆదివారం పట్టణంలోని సరస్వతి శిశుమందిరంలో వీహెచ్‌పీ నాయకులు గుండేరావు, జగ్‌పాల్‌రెడ్డిల అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. పట్టణంలో ఏర్పాటుచేసే వినాయక మండపాల నిర్వాహకులు మండపాల సభ్యత్వాలకు వీహెచ్ పీ పట్టణ కమిటీ సభ్యులను సంప్రదించాలని, అలాగే ఈనెల 26న పట్టణంలోని వాసవీకన్యకపరమేశ్వరీ దేవాలయంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడి ఎన్నిక నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో వీహెచ్‌పీ నాయకులు సంతోషచారి, సురేందర్, నరేశ్, పరుశురాం, నాగరాజు, రంగనాథ్, బాలకృష్ణారెడ్డి, విశ్వనాథ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు దేపల్లిలో పల్లెవికాసం

నవాబ్‌పేట: మండలంలోని దేపల్లి గ్రామంలో సోమవారం పల్లె వికాసం నిర్వహించతలపెట్టినట్లు ఎంపీడీఓ సాయిలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి అన్నిశాఖల అధికారులు హాజరుకావాలని ఆమె కోరారు.

ఎమ్మెల్యే క్వార్టర్స్ నిర్మాణం పరిశీలన

జడ్చర్ల: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయ వెనక భాగంలో నిర్మిస్తున్న ఎమ్మెల్యే క్వార్టర్స్ నిర్మాణ పనులను ఆదివారం మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి పరిశీలించారు. నిర్మాణం పనులు జరుగుతున్న తీరు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. నిర్దేశించిన సమయంలోగా నిర్మాణం పూర్తి చేయించాలని ఆర్‌అండ్‌బీ జేఈకి సూచించారు.

కొనసాగుతున్న వైద్య శిబిరం

బాలానగర్: మండలంలోని హేమాజిపూర్ గ్రామంలో ఆదివారం కూడా జిల్లా వైద్యాధికారులు వైద్య శిబిరం ఏర్పాటుచేసి, వ్యాధి బాధితులకు వైద్య సేవలు అందించారు. మంత్రి ఆదేసానుశారం శుక్ర, శని, ఆదివారాలు వైద్య శిబిరం ఏర్పాటుచేసి వ్యాధుల బారిన పడిన ప్రజలందరికి చికిత్సలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ వెంకటయ్య, డాక్టర్ మూర్తి, డాక్టర్ వినోద్‌కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వడ్డెరలకు ప్రభుత్వం చేయూత అందించాలి

● రాష్ట్ర అధ్యక్షుడు ఎత్తరి అంతయ్య

జడ్చర్ల: అన్ని రంగాలలో వడ్డెరలు వెనకబడి ఉన్నారని, వారికి రాష్ట్ర ప్రభుత్వం చేయూత అందించాలని వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎత్తరి అంతయ్య ప్రభుత్వాన్ని కోరారు. పట్టణంలోని తెలంగాణ ధర్నాచౌక్ వద్ద వడ్డెర ఆత్మగౌరవ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం టీఎన్జీఓ భవనంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 1952లో వడ్డెరలకు సీటీ యాక్టుతో క్రిమినల్ ట్రైబ్స్ నుంచి విముక్తి లభించిందని వివరించారు. అన్ని రంగాలలో వడ్డెరలు ముందుండాలంటే చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకటస్వామి, రాములు, చంద్రయ్య, భీమయ్య, వెంకటయ్య, ప్రభాకర్, తాలుకా అధ్యక్షుడు ఆనంద్, అంజయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ ఐవోఎస్ పరీక్షల పరిశీలన

మిడ్జిల్: గ్రామాల్లో వయోజనులందరిని విద్యావంతులుగా తీర్చిదిద్దాలని ఏపీవో రాంచంద్రయ్య, ఎస్ఆర్‌సీ డైరెక్టర్ మాలకొండయ్యలు తెలిపారు. ఆదివారం మున్ననూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్ఐవోఎస్ పరీక్షను వారు పరిశీలించారు. అధికారి వెంట జడ్చర్ల ఎంసీవో దామోదర్ తదితరులున్నారు.

జడ్చర్లలో : మండలంలోని ఆలూరు, గంగాపురం ఆల్వాన్‌పల్లిలో ఆదివారం నిర్వహించిన ఎన్ఐఓఎస్ పరీక్షలను వయోజన విద్య జిల్లా ఏపీఓ శ్రీరామచంద్రయ్య పరిశీలించారు. సాక్షరభారత్ కేంద్రాలలో నిర్వహించిన ఈ పరీక్షలలో అభ్యర్థుల హాజరు, ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ దామోదర్, వీసీఓలు చెన్నయ్య, రాధ, శ్రీదేవి, స్వరూప, పుష్ప, నర్సమ్మ తదితరులున్నారు.

38 గొర్రెల అపహరణ

జడ్చర్ల: పట్టణంలోని గంగాపురం వెళ్లే దారిలోని అయ్యప్పస్వామి దేవాలయ సమీపంలో ఉన్న గొర్రెల షెడ్‌లో నుంచి శనివారం రాత్రి 38గొర్రెలు అపహరణకు గురయ్యాయని ఎస్సై లక్ష్మీనరసింహ తెలిపారు. పట్టణంలోని గౌరిశంకర్‌కాలనీకి చెందిన శ్రీధర్‌రెడ్డి అనే వ్యక్తి అయ్యప్పస్వామి దేవాలయం సమీపంలోని ఒక షెడ్‌లో గొర్రెల పెంపకం చేపడ్తున్నాడని పేర్కొన్నారు. షెడ్‌లో వాచ్‌మెన్ ఉన్నా, వర్షం కారణంగా గదిలో నిద్రించగా, అదే సందర్భంలో 38గొర్రెలు చోరీకి గురయ్యాయని బాధితుడు శ్రీధర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

బోరు డ్రిల్లింగ్ పనులు ప్రారంభం

రాజాపూర్: మండల పరిధిలో గల దుందుబి వాగు సమీపంలో బంగారు మైసమ్మ దేవాలయం ఆవరణలో ఆదివారం గ్రామ పంచాయతీ నిధుల నుంచి బోరు డ్రిల్లింగ్ పనులను మాజీ ఎంపీపీ నర్సింహులు, ఉప సర్పంచ్ రామకృష్ణలు ప్రారంభించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు బచ్చిరెడ్డి, సత్తయ్య, శ్రీనివాసులు ఉన్నారు.

జడ్చర్ల ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

జడ్చర్ల: జడ్చర్ల ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ కమిటీని ఆదివారం అసోసియేషన్ భవనం వద్ద ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా మరికంటి సురేందర్, కోశాధికారిగా రవిశంకర్, గౌరవ అధ్యక్షునిగా కోడ్గల్‌యాదయ్య, ఉపాధ్యక్షులుగా గయాజ్, రవి, లక్ష్మీశేఖర్, మోయిజ్‌తో పాటు, సభ్యులను ఎన్నుకున్నారు.

'పనులను చేసినట్లు చెప్పుకోవడం తగదు'

బాలానగర్: మండలంలోని నందారం గ్రామంలో మాజీ ఉపసర్పంచు, సర్పంచు కాలంలో చేసిన వివిధ అభివృద్ధి పనులను ప్రస్తుత సర్పంచు తాను చేసినట్లుగా చెప్పుకోవడం తగదని ఆ గ్రామ మాజీ ఉపసర్పంచు వెంకటయ్య, మాజీ సర్పంచు ముత్యాలి కుమారుడు కిషన్ నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో ఆక్షేపించారు.

జంగల్ కటింగ్ పనులు ప్రారంభం

ధన్వాడ : మండలంలోని మందిపల్లి తండా నుంచి ఆ గ్రామ గేటు వరకు ఆదివారం జంగల్ కటింగ్ పనులను కాంగ్రెస్ నాయకుడు బచ్చుమోళ్ల సుదర్శన్ రెడ్డి ప్రారంభించగా, విండో అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి ఎక్స్‌కవేటర్‌కు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బి.భావన్న, కాళప్ప, కావలి చిన్న రాములు, గోపాల్‌రెడ్డి, బాలయ్య, తిరుపతయ్య, భావన్న, షేక్ ఆహ్మద్, దేవేంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

జాతీయ అవార్డుకు కేసీఆర్ ఎంపికపై హర్షం

ధన్వాడ : ముఖ్యమంత్రి కేసీఆర్ జాతీయ స్థాయిలో వ్యవసాయ న్యాయకత్వ అవార్డుకు ఎంపిక కావడంపై టీఆర్ఎస్ నాయకులు గౌని నాగేశ్వర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, చంద్రశేఖర్, నారాయణరెడ్డి, సునిల్‌రెడ్డి, గండి బాల్‌రాజ్‌లు ఆదివారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

మరికల్ : వ్యవసాయ న్యాయకత్వ అవార్డుకు సీఎం కేసీఆర్ ఎంపిక కావడంపై ఆదివారం స్థానికంగా టీఆర్ఎస్ నాయకులు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీరన్న, జగదీశ్వర్, రామస్వామి, రాములు, ముకుందారెడ్డి, హన్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట రూరల్ : సీఎం కేసీఆర్‌కు వ్యవసాయ పురస్కారం లభించడంపై టీఆర్ఎస్ మండల నాయకులు వేపూరి రాములు, శ్యాసన్‌పల్లి భగవంతులు ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

నారాయణపేట టౌన్ : తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావుకు అగ్రికల్చర్ లీడర్‌షిప్ అవార్డు రావడంపై పేట ఎమ్మెల్యే ఎస్ ఆర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన అమెరికాలోని లాస్ ఎంజెల్స్ నుంచి స్థానిక విలేకరులతో ఫోన్ లో మాట్లాడారు.

● అదేవిధంగా పేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో టీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో బండి వేణుగోపాల్, గందె అనసూయ, చంద్రకాంత్ , రాజవర్ధన్ రెడ్డి, మనోహర్‌ప్రసాద్‌గౌడ్, విజయ్‌సాగర్, వినోద్, హంసరాజ్, బుల్లెట్‌రాజు తదితరులున్నారు.

ఆర్‌అండ్‌బీ ఆధ్వర్యంలో డీపీఆర్ సర్వే

నారాయణపేట : 80 ఫీట్లతో విస్తరిస్తున్న నారాయణపేట చౌక్ బజార్ ప్రధాన రోడ్డుకు సంబంధించి శ్రీసాయి కన్సల్టెన్సీ సిబ్బంది ఆర్‌అండ్‌బీ ఆధ్వర్యంలో ఆదివారం డీపీఆర్ సర్వే చేపట్టారు. రెండ్రోజులుగా ఈ సర్వే చేస్తున్నట్లు సిబ్బంది తెలిపారు.

ముగిసిన సప్తభజన

దామరగిద్ద : వర్షం కోసం స్థానిక రాంమందిర్‌లో చేపట్టిన సప్తభజన ఆదివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం భక్తులకు అన్నదానం చేపట్టనున్నట్లు నిర్వాహకులు మాణిక్‌రావు, కిష్టప్ప, కన్కప్ప, రాములు తెలిపారు.

నారాయణపేట రూరల్ : మండలంలోని శాసన్ పల్లి గ్రామ ఆంజనేయస్వామి ఆలయంలో వర్షం కోసం ఆ గ్రామస్థులు చేపడుతున్న సప్తభజన ఆదివారం ఆరో రోజుకు చేరింది.

నేటి సూర్యగ్రహణ ప్రభావం మనపై ఉండదు

నారాయణపేట : సోమవారం సంపూర్ణ సూర్యగ్రహణం ఉన్నా మన దేశంలో కన్పించదని పేట శక్తిపీఠం వ్యవస్థాపకుడు స్వామి శాంతానంద్ పురోహిత్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. దీంతో గ్రహణ నియమాలు ఎవరూ పాటించాల్సిన అవసరం లేదన్నారు.

భక్తిశ్రద్ధలతో.. విగ్రహ ప్రతిష్ఠ


ధ్వజ స్తంభాన్ని ప్రతిష్ఠిస్తున్న గిరిజనులు

ధన్వాడ : మండలంలోని చర్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల చీకర్లగట్టు తండాలో రూ.12 లక్షల వ్యయంతో నిర్మించిన ఆంజనేయస్వామి దేవాలయంలో ఆదివారం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పురహితుల మంత్రోశ్చారణల మధ్య బొడ్రాయి, ఆంజనేయుడు, శివలింగం, బసవన్న, గరుడ స్తంభం ప్రతిష్ఠాపన కార్యక్రమాలను చేపట్టారు. దేవాలయ ప్రాంగణంలో యజ్ఞం నిర్వహించి ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో మల్లప్పయాదవ్, రవి, గోవింద్, అంబ్ర్యానాయక్, టీక్యానాయక్, కిషన్ నాయక్, మోతిలాల్, రాందాస్, తుక్యానాయక్, తిరుపతి, బాలు, హరిశ్చంద్, నీల్యానాయక్, అనిల్ ఉన్నారు.


ఆలయం ముందు బొడ్డెమ్మ వేస్తున్న మహిళలు


బొడ్రాయికి పూజలు చేస్తున్న భక్తులు

మాదారంలో బొడ్రాయి ప్రతిష్ఠ

మరికల్ : మండలంలోని మాదారం గ్రామంలో ఆదివారం పోలమవ్వ, సీతాలమాత విగ్రహాలతో పాటు బొడ్రాయిని ఘనంగా ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా వేద పండితులు దిలీప్‌శర్మ, మాణిక్‌ప్రభుశర్మ సారథ్యంలో మూడ్రోజుల పాటు హోమం, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దస్తన్న, ఎంపీటీసీ రాము, ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగింపు జాతర

నారాయణపేట రూరల్ : మండలంలోని అభంగాపూర్ పంచాయతీ నెమళ్లపల్లిలో వెలసిన శ్రీకనకాద్రి స్వామివారి ముగింపు జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తెల్లవారుజామున మహారథోత్సవం నిర్వహించగా కనకాద్రి స్వామి నామ స్మరణ మార్మోగింది. పెద్దఎత్తున భక్తులు మహారథోత్సవం ముందు బారులుతీరి రథంపై కొలువు దీరిన స్వామి వారిని దర్శించుకుని పులకించారు. కార్యక్రమంలో కుంటి సునంద, బాలప్ప, గోవిందమ్మ, జెమినీబాయి, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంజన్న రథోత్సవం

మరికల్ : స్థానికంగా ఆంజనేయస్వామి రథోత్సవాన్ని ఆదివారం తెల్లవారుజామున కన్నుల పండువగా నిర్వహించారు. కార్యక్రమంలో చంద్రప్ప, హన్మిరెడ్డి, లక్ష్మారెడ్డి, ముకుందారెడ్డి, మోహన్ రెడ్డి, సంజీవ్‌రెడ్డి, నర్సిరెడ్డి ఉన్నారు.

పేట రోడ్లు చూడతరమా..

నారాయణపేట టౌన్ : పట్టణంలోని రోడ్లు ముసురు వర్షానికి చిన్నపాటి కుంటల్లా కన్పిస్తున్నాయి. ఈ రోడ్లపై ద్విచక్ర వాహనదారులు వెళ్లేందుకు జంకుతున్నారు. పాదచారులు సైతం నడవలేని దుస్థితి ఏర్పడింది. సత్యనారాయణ చౌరస్తా, వీరసావర్కర్ చౌరస్తా, పాతగంజ్ వైపు వెళ్లే రోడ్లు వర్షంనీటితో బురదమయంగా మారాయి. ఇంత సమస్య ఉన్నా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. రోర్లు మరమ్మతు ఇబ్బందులు తీర్చాలని వారు కోరుతున్నారు.


ఏరియా ఆస్పత్రికి వెళ్లే మార్గంలో రోడ్డు దుస్థితి..


కుంటలా మారిన సత్యనారాయణ చౌరస్తా రోడ్డు

సినిమా గైడ్

నారాయణపేట

మనోహర్	గౌతమ్‌నంద
మహేశ్వరి	నక్షత్రం
బాబా 70 ఎంఎం	గ్రీన్ కార్డ్
బాబా 35 ఎంఎం	ఇదేం దెయ్యం

కూరగాయల ధరలు రూపాయల్లో..

టమాట	50	బెండకాయ	40
క్యాప్సికమ్	40	ఆలుగడ్డ	20
పచ్చిమిర్చి	40	చిక్కుడు	60
పాలకూర	40	బీర్నీస్	60
క్యాబేజీ	40	క్యారెట్	70
వంకాయ	50	చౌళకాయ	40

'పేట'లో పసిడి ధరలు..

పది గ్రాముల బంగారం	రూ.30,100
కిలో వెండి	రూ.40,300

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

మరికల్ : రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆదివారం మరికల్‌లో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్ చార్జి మక్తల్ రాజారెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీరబసంతు, రవికుమార్, సాలెకృష్ణయ్య, గొల్ల అంజన్న, శ్రీనివాసులు, నారాయణ, గొల్ల కృష్ణయ్య, వెంకటేష్‌గౌడ్, రవిగౌడ్ ఉన్నారు.

నారాయణపేట టౌన్ : స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా కేక్ కట్‌చేశారు. కార్యక్రమంలో కెంచె నారాయణ, అశోక్, యూసూప్‌తాజ్, అనీఫ్, అజీజ్, తఖీ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ మందిర్ కమిటీ ఎన్నిక

నారాయణపేట టౌన్ : పట్టణంలోని 8వ వార్డులో నూతనంగా నిర్మించనున్న హనుమాన్ మందిరం కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా కుంటిమారి నర్సిములు, అధ్యక్షుడిగా కౌన్సిలర్ మారుతి, ఉపాధ్యక్షులుగా గట్టు విజయ్‌కుమార్, చెన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బండి శివరాంరెడ్డి, లీడల్ అడ్వైయిజర్‌గా రాజవర్ధన్ రెడ్డి, కోశాధికారులుగా శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సలహా సభ్యులుగా భీమన్న నస్లె, మల్లికార్జున్ , నాగభూషణం, బస్వరాజ్, రాంరెడ్డి, దేవేందర్, కిషన్ , రమేష్ తదితరులు ఎన్నికయ్యారు.

8వ వార్డులో బోరుడ్రిల్

నారాయణపేట టౌన్ : పట్టణంలోని 8వ వార్డులో నీటి సమస్య పరిష్కారానికి స్థానికుల అభ్యర్థన మేరకు ఎమ్మెల్యే ఎస్‌ఆర్‌రెడ్డి సీడీపీ నిధుల కింద బోరును మంజూరు చేయగా, ఆదివారం డ్రిల్ చేశారు. కార్యక్రమంలో రాజవర్ధన్ రెడ్డి, మారుతి, సరాఫ్ నాగరాజు, బుల్లెట్ రాజు తదితరులు పాల్గొన్నారు.

మండల టాపర్‌కు సన్మానం

ధన్వాడ : పదో తరగతి పరీక్షల్లో మండల టాపర్‌గా నిలిచిన ధన్వాడ మాడల్ పాఠశాల విద్యార్థి కె.రాఘవేందర్‌సాగర్‌ను ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సగర వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు బంగారు పథకం, మెమోంటో, ప్రశంసాపత్రంతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ఏపీ రాంసాగర్, హన్మంతు, నర్సింహసాగర్, ఉప్పరి శేఖర్, విద్యావతి, వెంకటేష్, శిరీష, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఉర్సు ఉత్సవాల పోస్టర్ విడుదల

నారాయణపేట టౌన్ : పట్టణంలోని పీర్ ఉర్సు ఉత్సవాల వాల్‌పోస్టర్‌ను సజ్జదా నసీన్ సయ్యద్ మొహీన్ బాబా ఆదివారం స్థానికంగా విడుదల చేసి మాట్లాడారు. వచ్చేనెల 3న గంధం, 4న దీపారాధన, 5న జియారత్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ముస్తి షాపత్ అలీ, మహ్మద్ షాకూర్ ఉన్నారు.

నాలుగు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ధన్వాడ : మండలంలోని కిష్టాపూర్‌లో అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను ఆదివారం పట్టుకొని యజమానులపై కేసు నమోదు చేశామని ఎస్సై జానకీ రాంరెడ్డి తెలిపారు. ఇసుక అక్రమ రవాణాపై కఠినంగా ఉంటామన్నారు.

ఘనంగా జల్దిబిందె మహోత్సవం

దామరగిద్ద : శ్రావణ మాసం ముగింపు సందర్భంగా మండలంలోని కాన్ కుర్తిలో వెలిసిన అంబాభవానీకి గ్రామస్థులు ఆదివారం జల్దిబిందె మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పురవీధుల గుండా శోభాయాత్ర చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజమణి, భీంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'బుడగ జంగాలను ఆదుకోవాలి'

మరికల్ : బుడగ జంగాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రామకృష్ణ అన్నారు. ఆదివారం స్థానికంగా నిర్వహించిన బుడగ జంగాల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా మా బతుకుల్లో మార్పు లేదన్నారు. ప్రభుత్వం బుడగ జంగాలకు ప్రత్యేక పథకాలను ప్రవేశపెట్టాలన్నారు. అనంతరం మండల, గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గణేష్, మాణిక్యప్ప, రాజు, శివచరణ్, రామకృష్ణ, మధు, కృష్ణయ్య, శేఖర్, హన్మంతు, వేణుగోపాల్, రంగన్న, శ్రీనివాసులు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhrajyothy

**మీ గ్రామాల్లో సమస్యలు ఉన్నాయా..
పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా..
మాకు ఉప్పందించండి..**

నారాయణపేట టౌన్	94408 35607
నారాయణపేట రూరల్	94408 73284
ధన్వాడ	77025 07787
మరికల్	90526 54483
దామరగిద్ద	90001 84665
కోయిలకొండ	94415 43689
కోయిలకొండ రూరల్	76739 77690

కోయిల్‌సాగర్ నీటి మట్టం 20 అడుగులు

దేవరకద్ర: జిల్లాలోని కోయిల్‌సాగర్ ప్రాజెక్టు నీటి మట్టం ఆదివారం సాయంత్రానికి 20 అడుగుల వద్ద నీటి నిల్వ ఉన్నట్లు ప్రాజెక్టు పర్యవేక్షకుడు లక్ష్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాజెక్టులోకి క్రమ క్రమంగా నీరు చేరుతుండడంతో ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండే అవకాశముందని ఆయన తెలిపారు.

మినీ ఇంటర్వ్యూ

ఆలయ అభివృద్ధికి కృషి

● ఈజీ వెంకటాచారి



దేవరకద్ర: జిల్లాలో పేదల తిరుపతిగా విరజిల్లుతున్న మన్నెంకొండ ఆలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆలయ ఈఓ వెంకటాచారి తెలిపారు.

భక్తులకు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు?

మన్నెంకొండకు వచ్చిన భక్తులకు అన్నదానంతో పాటు విశ్రాంతి గదులు, ఏర్పాటు చేస్తూ అన్ని వసతులు కల్పిస్తున్నాం.

దేవాదాయ శాఖకు ప్రతిపాదనలు పంపారా?

ముఖ్యంగా భక్తులకు మూత్రశాలలు ఏర్పాటుతో పాటు తాగునీరు, ట్యాంక్, షెడ్, సత్రాలు ఇతర నిర్మాణాలు చేపట్టలని నిధులు విడుదల చేశారు.

ఆలయం దగ్గర అభివృద్ధి పనులు చేపడుతున్నారా?

ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యం కోసం షెడ్, క్యూలైన్ ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. అదేవిధంగా ప్రత్యేక గదులు, ఆలయ నూతన కమాన్ , ఇతర పనుల నిర్మాణాలు చేపడుతున్నాం.

భక్తులకు నీటి వసతి ఎలా ఉంది?

భక్తులకు తాగునీటి వసతి కల్పించేందుకు బోరు సహాయంతో తాగునీరు అందిస్తున్నాం. గుట్టపై ఉన్న భక్తులకు పైపులైన్ సహాయంతో తాగునీరు అందిస్తున్నాం.

గుట్టపైకి రవాణ సౌకర్యం చర్యలు తీసుకున్నారా?

మన్నెంకొండ దిగువ కొండ నుంచి ఎగువ కొండ వరకు చేరుకునేందుకు రెండు మినీ బస్సులను ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నాం.

ఘనంగా ఉమామహేశ్వరుల వ్రతం



వ్రతం నిర్వహిస్తున్న భక్తులు

భూత్పూర్: మాస శివరాత్రి సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో రామలింగేశ్వరస్వామి దేవాలయంలో శివపార్వతుల వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి మాసంలో మాస శివరాత్రి అమావాస్యకు ముందురోజు వ్రతాన్ని ఆచరిస్తూ భక్తులు, మహిళలు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తుంటారని దేవాలయ పూజారి మంజునాథం తెలిపారు. కార్యక్రమంలో హరినాథ్‌గౌడ్ దంపతులు, విజయ్‌కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కార్యకర్తలు ఎన్నికలకు సన్నద్ధం కావాలి



కిసాన్‌మోర్చా సమావేశంలో నిర్వహిస్తున్న నాయకులు

చిన్నచింతకుంట: తెలంగాణలో 2019 ఎన్నికల్లో బీజేపీ అధికారమే లక్ష్యంగా కార్యకర్తలు సిద్ధం కావాలని జిల్లా నాయకులు కుర్వ రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని అమ్మాపూర్ గ్రామంలో నంబి శ్రీకృష్ణ అధ్యక్షతన, బీజేపీ కిసాన్ మోర్చ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగిరేంత వరకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డె మహేందర్, శేఖర్, శ్రీను, మధు, జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ముని, మన్నెం, తెలుగుశేఖర్, కృష్ణయ్య ఉన్నారు.

'వినాయక ఉత్సవాల్లో నిబంధనలు పాటించాలి'

చిన్నచింతకుంట/అడ్డాకుల: గణేష్ ఉత్సవాలను సామరస్యం గా నిర్వహించుకోవాలని అడ్డాకుల, చిన్నచింతకుంట ఎస్సైలు మధుసూదన్ , సతీష్‌కుమార్ సూచించారు. ఆదివారం పోలీస్‌స్టేషన్ లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో గొడవలు జరుగకుండా ఉత్సవాలను నిర్వహించుకోవాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధన ప్రకారం ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టప్రకారంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

'రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివి'

దేవరకద్ర: భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ దేశానికి చేసినసేవలు మరువలేనివని జడ్పీటీసీ లక్ష్మీకాంత్ రెడ్డి, మండల అధ్యక్షుడు కుర్వరాదాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం రాజీవ్ గాంధీ 73వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో బాలస్వామి, వెంకటేష్, అంజనేయులు, శేఖర్, ప్రభాకర్, గోవర్ధన్ , చందుగౌడ్, కృష్ణయ్య, రంజిత్ పాల్గొన్నారు.

గుండెపోటుతో టీడీపీ కార్యకర్త మృతి

చిన్నచింతకుంట: మండల కేంద్రానికి చెందిన టీడీపీ కార్యకర్త జయరాజు ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు. వారి కుటుంబీకులకు మక్తల్ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి, అంతిమ సంస్కరణల నిమిత్తం మృతుని రూ.5 వేల నగదు ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు మండల టీడీపీ అధ్యక్షుడు వజీర్‌బాబు తెలిపారు. సింగిల్‌విండో ఛైర్మన్ జైపాల్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసచారి, ఆర్నాల్డ్, రాజు, ఎర్రప్రేమ్, హన్మంతు పలువురు నాయకులు నివాళలు అర్పించారు.

ఎండుతున్న పంటలు



- ఈ సారి తిండిగింజలు దొరకవని ఆందోళనలో జనం
- నాటుకు నోచుకోని వరి - ముదిరిపోతున్న నారు
- ముఖం చాటేసిన వరణుడు
- మొక్కజొన్న పంటపై ఆశలు వదులుకున్న రైతులు

కంకి బయటికి వచ్చే దశలో ఎండిపోయిన జొన్న చేను

భూత్పూర్: గతంలో ఎన్నడూ లేని విధంగా (ఖరీఫ్) వర్షాకాలం రైతులకు ఆశలు రేకెత్తించింది. పంట గింజలు విత్తేవరకు సహకరించింది. కానీ మొలకెత్తిన తర్వాత వరుణుడు మొఖం చాటేయడంతో పంటలు ఎండుతుంటే చూసి తట్టుకోలేక అన్నదాతలు గుండెలు బాదుకుంటున్నారు. ఇటు అప్పులు, అటు కనీసం తిండిగింజలు దొరకని పరిస్థితిలో అన్నదాత ఎలా జీవించాలి? అన్న ఆలోచనతో పంటను చూసి కన్నీరు-మున్నీరు అవుతున్నాడు. మండలంలో ఈసారి తొలకరి వానలు జూన్ మొదటి వారంలో మంచి అదును ఇవ్వడంతో చాలా మంది రైతులు పత్తి, మొక్కజొన్న, జొన్న, కంది, ఆముదాలు, మొదలైన పంటలు సాగు చేసుకున్నారు. అయితే జూలై మాసంలో చెదురుమదురు వానలు కురవడంతో పత్తి, మొక్కజొన్న, జొన్న పంటలు కొద్దిగా పచ్చగా కనిపించాయి. భారీ వర్షాలతో కూడిన కాలం లేక పోయినా పునాస పంటలు పండుతాయన్న నమ్మకంతో రైతులు ఆశలు పెట్టుకున్నారు. అయితే జూలై మాసం మొత్తం చుక్క వాన కురవలేదు. ఆగస్టు ముగుస్తున్నా వానలు మబ్బుల చాటున మొఖం చాటేయడంతో ఎంతో కొంత చేతికొస్తాయ నుకున్న జొన్న, మొక్కజొన్న పంటలు పూర్తిగా వాడిపోయి ఎండిపోవడంతో రైతులు తిండిగింజలు దొరకని పరిస్థితి నెలకొంది. దీంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలి అన్న బాధలో అన్నదాత తీవ్ర సంక్షోభంలో చిక్కుకొని కొట్టుమిట్టాడుతున్నాడు. ఇది ఇలా ఉంటే భూగర్భజలాలు అడుగంటి పోవడంతో బోరుబావుల కింద సాగు చేసుకుందామన్న వరినారు నీరు లేక ముదిరిపోయి పశువులకు మేతగా మారింది. ఎన్నడు ఇలాంటి పరిస్థితి రాలేదని, వర్షాకాలం పూరి కావస్తుండడంతో దిక్కుతోచని స్థితిలో రైతులు తీవ్ర మనోవేదనకు గురి అవుతున్నారు.

ఎన్నడూ ఇంతటి గడ్డుకాలం చూడలే



నా చిన్నతనం నుంచి ఎన్నడూ గిట్లాంటి కాలం రాలేదు. కనీసం పునాస పంటలైనా పండాయి. ఇప్పుడు అవి కూడా పండే పరిస్థితిలో లేదు. అప్పులు తెచ్చిపంటలు సాగు చేశాం. అప్పులు ఎట్లా కట్టాలో? కడుపుకు ఏం తినాలో? అర్థం కావడం లేదు.

- వాల్యానాయక్, రైతు భగవాన్‌తండా

ప్రభుత్వం ఆదుకోవాలి



ఈ సారి వానలు లేక కాలం పోయింది. బ్యాంకుల్లో రుణాలు అంతా మాఫీ చేయలే. ప్రభుత్వమే రైతులకు అన్ని విధాల ఆదుకుంటే బతకగలం, లేదంటే ఆకలితో చావడం తప్పదు. మూగ జీవాలకు గడ్డి, నీళ్ళు దొరకని పరిస్థితి ఏర్పడింది.

- చింతకాయల మల్లేష్, కొత్తమొల్గర రైతు

గ్రామాల్లో సంపూర్ణ మద్యపాన నిషేధం జరగాలి

● తాటికొండలో ర్యాలీ నిర్వహించిన చైతన్య మహిళా సంఘం సభ్యులు



తాటికొండలో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

భూత్పూర్: గ్రామాల్లో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలయ్యే వరకు ఉద్యమిస్తామని చైతన్యమహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీదేవి పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని తాటికొండ గ్రామంలో మహిళా సంఘం ఆధ్వర్యంలో మద్యపాన నిషేధంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళా సంఘాల సభ్యులు మద్యనిషేధం కోసం తీర్మానం చేశారు. తీర్మాన పత్రాన్ని వార్డు సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో టీపీఎఫ్ నాయకులు శ్రీను, మన్యంకొండ, చైతన్య మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు దీపమ్మ, సభ్యులు శాంతమ్మ, మంజుల, నాగమ్మ, లక్ష్మి, చెన్నమ్మ, అంజమ్మ, మహిళా సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో రాణించిన న్యూఎరా పాఠశాల విద్యార్థులు

భూత్పూర్: ఈ నెల 19వ తేదీన జడ్చర్లలో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీలో మండల కేంద్రంలోని న్యూఎరా పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు బంగారు, ముగ్గురు వెండి, మరో ఐదుగురు కాంస్య పతకాలు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ భరద్వాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం పతకాలు సాధించుకున్న విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ క్రాంతికుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు అభినందించారు.

సినిమా గైడ్



రాఘవేంద్ర : నక్షత్రం

విజయవంతంగా సాక్షరభారత్ పరీక్షలు

అడ్డాకుల/ మూసాపేట: అడ్డాకుల, మూసాపేట మండలాల్లో ఆదివారం సాక్షరభారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షలు విజయవంతంగా ముగిశాయి. రెండు మండలాల్లో వివిధ గ్రామాల్లో గ్రామపంచాయతీల వద్ద ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో వయోజనులు హాజరై పరీక్షలు రాశారు. అడ్డాకుల మండలంలో 3వేల మంది వయోజనులు పరీక్షలకు హాజరుకాగా, మూసాపేట మండలంలో 2500ల మందికి పైగా హాజరయ్యారు. పరీక్షలను సాక్షరభారత్ మండల కో-ఆర్డినేటర్ రవీందర్ నాయక్‌తో పాటు ఆయా గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు పర్యవేక్షించారు.

భూత్పూర్‌లో..

మండలంలోని 16 గ్రామపంచాయతీల పరిధిల్లో ఆదివారం నిర్వహించిన ఎన్ ఐఓఎస్ పరీక్షలకు 742 మంది అభ్యాసకులు (వయోజనులు) పరీక్షలకు హాజరైనట్లు మండల సాక్షరభారత్ కో-ఆర్డినేటర్ గొడుగు మల్లేష్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమైన ఈ పరీక్షలు సాయంకాలం 5 వరకు మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రశాంతంగా ముగిసాయని అన్నారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి త్వరలో సర్టిఫికెట్లు అందించడం జరుగుతుందని చెప్పారు. ఈ పరీక్షా కేంద్రాల్లో ఆయా గ్రామాల్లో పనిచేస్తున్న సాక్షరభారత్ కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

రూపాయల్లో..



పచ్చిమిర్చి	80	కాకరకాయ	40
టమాట	60	చౌవులకాయ	30
వంకాయ	60	ఆలుగడ్డ	30
చిక్కుడు	60	ఉల్లిగడ్డ	20
బెండకాయ	40	క్యాప్సికమ్	40
బీరకాయ	40	దొండకాయ	40

27 నుంచి పెద్దపొర్లలో కబడ్డీ పోటీలు

ఊట్కూర్: వినాయకచవితి సందర్భంగా పెద్దపొర్ల గ్రామంలో ఆగస్టు 27 నుంచి తాలుకా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు మాదాసీ కుర్వ సంఘం మండల కార్యదర్శి పాతపల్లిశివ, నాయకులు వన్నప్ప, కాట్రాజ్, ఊట్కూర్ బాలకిష్టప్ప, సాలేకిష్టప్ప, బుడ్డహన్మంతు, తుంగ లింగప్పలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో పాల్గొనే వారు 95553713135, 9640615857 సెల్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

మక్తల్
వెంకటరమణ: డీజే దువ్వాడ జగన్నాథమ్
రాఘవేంద్ర : దంగల్
మద్దూర్
సత్యనారాయణ : పిదా
కోస్గి
శ్రీలక్ష్మి : లై

నేడు వల్లంపల్లిలో హరితహారం గ్రామసభ

ఊట్కూర్: మండలంలోని వల్లంపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం హరితహారం గ్రామసభ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రవికుమార్ తెలిపారు. సమావేశానికి మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్‌రెడ్డితో పాటు, ఇతర శాఖల అధికారులు హాజరవుతారని అన్నారు.

రేపు కల్వాలకు మందకృష్ణమాదిగ రాక

నర్వ: మండలంలోని కల్వాల గ్రామంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ కాంస్య విగ్రహం ప్రారంభోత్సవానికి మంగళవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ రానున్నారని సమితి రాష్ట్ర ప్రచార కార్యదర్శి గుడిసె వెంకటయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే, జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డిలు పాల్గొంటారని, జిల్లాలోని సమితి నాయకులు హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఎస్సైలకు ఘన సన్మానం

నర్వ: నర్వ ఠాణాలో ఏడాది పాటు పనిచేసి బదిలీపై వెళ్తున్న ఎస్సై మధుసుదన్ కు, బదిలీపై ఇక్కడికి వచ్చిన ఎస్సై శివకుమార్‌లను ఆదివారం స్థానిక ఠాణాలో ప్రజా ప్రతినిధులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువా, పూలమాలలతో సిబ్బంది ఎస్సైలను సత్కరించారు. కార్యక్రమంలో సీఐ సోమనాథం, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు లక్ష్మణ్‌గౌడ్, మాసన్నగౌడ్, రవీందర్‌రెడ్డి, శేఖర్, జగన్నాధం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఊట్కూర్‌లో పందుల దాడి

ఇద్దరు విద్యార్థులకు గాయాలు

ఊట్కూర్: మండల కేంద్రంలో పందుల సంచారం పెరిగి ఇంటి ముందు ఆడుకునే పిల్లలపైన దాడి చేస్తుండటంతో పందులను చూస్తే ప్రజలు భయపడిపోతున్నారు. తాజాగా పాతపేట వీధిలో రవి కుమారుడు ప్రవీణ్, బసప్ప కుమారుడు సుశాంత్‌లు ఆడుకుంటుండగా పందులు వచ్చి దాడి చేశాయి. గమనించిన కుటుంబీకులు పందులను తరిమి వేయడంతో విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. విద్యార్థులను ఆసుపత్రి తీసుకెళ్లి చికిత్స నిర్వహించారు. అనంతరం గ్రామ పంచాయతీలో వారు ఫిర్యాదు చేశారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



జడ్పీజీహెచ్ఎస్‌లో 1983 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు

మక్తల్: స్థానిక జడ్పీజీహెచ్ ఎస్‌లో 1983 బ్యాచ్ కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక వెంకటేశ్వరస్వామి దేవాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు తమ జ్ఞాపకాలను నెమరువేసుకొని పరిచయాలు చేసుకున్నారు. పాఠశాల పూర్వ విద్యార్థి సరస్వతి తాను చదివిన పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తుండడంతో ఆమెను వారు శాలువా, పూలమాలలతో సన్మానించి, జ్ఞాపికను అందించారు. కార్యక్రమంలో బాలజ్యోతి, శోభ, వరలక్ష్మీ, రాంలక్ష్మణ్, అంజయ్య, జయపాల్‌రెడ్డి, బల్‌రాంరెడ్డి, రమణ, గోపాల్, రాములు, విజయభాస్కర్‌రెడ్డి, విభీషణ్ , మహబూబ్, చంద్రశేఖర్, గౌరమ్మ తదితరులు ఉన్నారు.

'శ్రావణ మాస ముగింపు ఉత్సవాలను విజయవంతం చేయండి'

కోస్గి రూరల్: కోస్గి పట్టణంలోని నీలకంఠస్వామి ఆలయంలో ఆదివారం నుంచి శ్రావణమాస ముగింపు ఉత్సవాలు ప్రారంభమైయ్యాయని కురిహినిశెట్టి సంఘం సభ్యుడు మాలింటి శరణప్ప ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం 9 నుంచి సాయంత్రం 5గంటల వరకు అఖండ భజనలు నిర్వహించారు. సోమవారం రాత్రి మున్నూర్‌వీధిలో స్వామివారి ఊరేగింపు, మంగళవారం ఉదయం దేవాలయం వద్ద ఉట్టుకొట్టు కార్యక్రమంతో ముగుస్తాయని, భక్తులు హాజరై, కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

జీఎస్టీ అమలుతో ఒరిగేదేమీ లేదు

- వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలి
- ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోటేశ్వర్‌రావ్

మక్తల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ అమలుతో ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని, దీనివలన సామాన్యులపై మరింత భారం పడుతుందని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోటేశ్వర్‌రావ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం పట్టణంలోని అక్షర ఉన్నత పాఠశాలలో జరిగిన ఏఐకేఎంఎస్ జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశంలో కోటేశ్వర్‌రావ్ పాల్గొని ప్రసంగించారు. ప్రధాని మోదీ అమలుచేసిన జీఎస్టీ అమలుతో వ్యాపారవర్గాలు ఎడాపెడా పన్నులను విధిస్తు సామాన్య ప్రజలను నిలువు దోపిడీకి గురిచేస్తున్నాయని ఆరోపించారు. అలాగే, దేశంలో వ్యవసాయ రంగాన్ని మరింత పటిష్ఠం చేసి రైతులను అన్నివిధాలుగా ఆదుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరిన్ని చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. రైతులు పండించిన ధాన్యం మార్కెట్‌లో సరైన గిట్టుబాటు ధరకు అమ్ముకునేలా ప్రభుత్వాలు మద్దతు ధరను పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులకు రుణమాఫీ పథకాన్ని నాల్గు విడతలుగా మాఫీ చేయడంతో ఆ వడ్డీ మాఫీలకే సరిపోయిందన్నారు. ఈ మూడేళ్లలో 3వేల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సమావేశంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేజీ.రాంచందర్, జిల్లా అధ్యక్షుడు రాంచందర్, కార్యదర్శి బి.రాము, సీపీఐ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కృష్ణ, సలీం, భగవంతు, యాదగిరి, వెంకట్‌రెడ్డి, కొండారెడ్డి, నర్సిములు, రాజన్న, ఇప్టూ జిల్లా నాయకుడు కిరణ్, భాస్కర్, పీవైఎల్ నాయకులు ఆనంద్, ఆంజనేయులు, చంద్రన్న తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కోటేశ్వర్‌రావ్

రాజీవ్‌గాంధీకి ఘన నివాళ్లు



మక్తల్‌లో రాజీవ్ చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మక్తల్: మాజీ ప్రధాని దివంగత రాజీవ్‌గాంధీ 73వ జయంతి సందర్భంగా స్థానిక ఐబీలో ఆదివారం ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా డీసీఎంఎస్ చైర్మన్ నిజాంపాషా దేశానికి రాజీవ్‌గాంధీ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ వాకిటి శ్రీహరి, ఉపసర్పంచ్ కట్టా సురేష్, జడ్పీటీసీ అక్కల సత్యనారాయణ, బోయరవి, రమేష్‌కుమార్, వెంకటేష్, నారాయణ, రవికుమార్, కట్టా వెంకటేష్, గోవర్ధన్ , బి.నర్సిములు, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

మద్దూర్‌లో : రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక పాత బస్టాండ్ రాజీవ్‌చౌరస్తాలో ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సలీం, మండల అధ్యక్షుడు హన్మిరెడ్డి, నాయకులు రాములుగౌడ్, బుగ్గప్ప, మల్లికార్జున్ , శేఖర్, వార్ల సిద్దులింగప్ప, వెంకటయ్య, ఎంకప్ప, బాబు, ఎాలప్ప తదితరులున్నారు.

• ఇంటర్వ్యూ

ఉద్యమంగా హరితహారం

- ఈజీఎస్ ఏపీవో యాదవ్‌రాజు



మాగనూర్ : ఉమ్మడి మండలాల్లో హరితహారం కార్యక్రమాన్ని ఉద్యమంగా చేపడదామని ఈజీఎస్ ఏపీఓ యాదవ్ రాజు పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు.

ఈజీఎస్ ద్వారా ఉమ్మడి మండలాల్లో ఎన్ని మొక్కలు నాటారు.?

ప్రభుత్వ ఆదేశాల మేరకు 7.20 లక్షల మొక్కలు నాటాల్సి ఉండగా, ప్రస్తుతం 2.20 లక్షల మొక్కలు నాటాం.

మొక్కలను ఎక్కడెక్కడ నాటారు.?

పొలం గట్లపై, రోడ్డుకిరువైపులా, ప్రభుత్వ స్థలాలు, చెరువు, కాల్వగట్లపై, దేవాలయ ఆవరణలు, ఇంటి పరిసరాల్లో మొక్కలను నాటడం జరిగింది.

ఏఏ మొక్కలు సరఫరా చేస్తున్నారు.?

కానుగ, టేకు, చింత, వేపు, చైనా బాదం, బుల్‌మోహర్, రేన్ ట్రీ తదితర మొక్కలను సరఫరా చేస్తున్నాం.

గీత కార్మిక సంఘాలకు మొక్కలు సరఫరా చేస్తున్నారా.?

ప్రభుత్వం కేటాయించిన ప్రభుత్వ భూములతో పాటు, గీత కార్మిక పొలాల గట్ల వెంట ఈత మొక్కలను నాటుతున్నారు.

మండలంలో కిచెన్‌షెడ్లు, టాయిలెట్ల నిర్మాణం చేపడుతున్నారు.?, ఎన్ని పూర్తయ్యాయి.?

ఉమ్మడి మండలాల్లో 19 గ్రామాలకు కిచెన్ షెడ్లు మంజూరు కాగా, అందులో ఐదు పురోగతిలో ఉన్నాయి. 13 గ్రామాల్లో టాయిలెట్లు పురోగతిలో ఉన్నాయి.

డంపింగ్ యార్డు నిర్మాణాలు చేస్తున్నారా?

ఉమ్మడి మండలాల్లో 18 మంజూరు కాగా, వాటిలో నాల్గు గ్రామాల్లో పురోగతిలో ఉన్నాయి.



నర్వ గురుకులం ముందు చిత్తడి చిత్తడిగా మారిన ప్రాంగణం

గురుకులం ముందు చిత్తడే చిత్తడి

నర్వ: వర్షం పడితే చాలు నర్వ కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాల ముందున్న ప్రాంగణం చిత్తడి చిత్తడిగా మారుతుంది. గేటు ముందు నుంచి హాస్టల్ ముఖద్వారం వరకు నేల చిత్తడిగా మారడంతో విద్యార్థినులు బయటికి అడుగుపెట్టాలంటే ఎక్కడ జారి పోతామో అంటూ భయాందోళనలకు గురౌతున్నారు. అధికారులు స్పందించి చిత్తడిగా మారిన నేలపై మొరం వేసి మరమ్మతులు చేయాలని వారు కోరుతున్నారు.

హజ్ యాత్రికునికి సన్మానం

మద్దూర్: మద్దూర్ నుంచి హజ్ యాత్రకు వెళ్లనున్న సర్దార్‌బాయిను మద్దూర్‌లోని జామె మస్జిద్, అల్‌ఖుబేది, మిల్లత్ సహర కమిటీ సభ్యులు ఆదివారం సన్మానించారు. యాత్ర సవ్యంగా కొనసాగాలని ఆకాంక్షిస్తు, అలాగే అందరి కోసం ప్రార్థించాలని సర్దార్‌భాయిని కోరారు. కార్యక్రమంలో ఆయా మస్జిద్‌ల, మిల్లత్ సహర సభ్యులు, షేక్అహ్మద్, గులాంరసూల్, చాంద్‌పాష, హబీబ్, శమీం, ఖదీర్, మహిమూద్, సలాం, ఖుద్దుస్, గౌస్ తదితరులు ఉన్నారు.

ఘనంగా పడమటి ఆంజనేయస్వామి పల్లకీ సేవ

ఊట్కూర్: మండలంలోని బిజ్వార్ గ్రామంలో శనివారం రాత్రి పడమటి ఆంజనేయస్వామి పల్లకీ సేవ జరిగింది. శ్రావణమాసం ముగింపు శనివారం సందర్భంగా గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం రాత్రి రెట్టపట్ల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పురోహితులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

తెలంగాణ నిరుద్యోగ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా రామలింగం

మక్తల్: తెలంగాణ నిరుద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మక్తల్ మండలం రుద్రసముద్రం గ్రామానికి చెందిన రామలింగంను ఎంపిక చేసినట్లు సంఘం రాష్ట్ర చైర్మన్ మానవతారావ్ ఆదివారం ప్రకటించారు. తన ఎన్నికపై రామలింగం సంఘం రాష్ట్ర చైర్మన్ , జిల్లా నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, విష్ణువర్ధన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

రేపు వెంకట్రామారెడ్డి జయంతి

క్లాక్‌టవర్: రాజాబహద్దూర్ వెంకట్రామారెడ్డి 149వ జయంతి ఉత్సవాలను పాలమూరు రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించనున్నట్లు రెడ్డి సేవా సమితి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ధనుంజయరెడ్డి కె. పవX కుమార్‌రెడ్డి తెలిపారు. ఆదివారం రెడ్డి సేవా సమితి బాలికల వసతి గృహంలో జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే వి.శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారన్నారు. రెడ్డి బంధువులు అధికసంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మల్లు మాసిరెడ్డి, గిరిప్రసాద్‌రెడ్డి, అయ్యంగారి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

22న రెడ్డి హాస్టల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ రాజాబహద్దూర్ వెంకటరామారెడ్డి ఎడ్యుకేషX సొసైటీకి కేటాయించిన స్థలంలో ఈనెల 22న రెడ్డి హాస్టల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు పాలమూరు రెడ్డి సేవా సమితి సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు తూము ఇంద్రసేనారెడ్డి,గౌరవాధ్యక్షుడు వేపూరి చిన్నారెడ్డి తెలిపారు. పాలమూరు జిల్లా నుంచి రెడ్డి బంధువులు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.

విద్యార్థులకు ఎమ్మెల్యే అభినందన

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: జిల్లా కేంద్రానికి చెందిన ఉపాధ్యాయులు రాజశేఖర్‌గౌడ్ కూతురు కె.శ్రీజ, పాండురంగాచారి కూతురు పి.శ్రీలేఖ నీట్‌లో మంచిర్యాంకు సాధించారు. ఆదివారం ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ విద్యార్థులను గోల్డ్‌పార్క్ కాలనీలో అభినందించారు. మరింత కష్టపడి చదివి ప్రజలకు సేవలు చేయాలన్నారు. కార్యక్రమంలో రాజశేఖర్‌గౌడ్, పాండురంగాచారి, తదితరులు పాల్గొన్నారు.

పేరుకే బీటీ..
చినుకుపడితే బురదే

- వర్షాకాలం వచ్చిందంటే రోడ్లపై నడవలేం
- చెత్త డంపులు లేక ఎక్కడిచెత్త అక్కడే
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు



రోడ్లపై నిలిచిన వర్షపునీరు



చెత్త డంప్‌లేక రోడ్డుపక్కన చెత్త చెదారం

వీరన్నపేట: వానాకాలంలో పట్టణంలోని వీరన్నపేట సమస్యల కోటగా మారుతోంది. వాన వచ్చిందంటే రోడ్లన్నీ బురద మయంగా మారతాయి. కొన్ని బీటీరోడ్లు మట్టి, బురదతో నిండుకుపోయాయి. కాలనీలో ఇటీవల డ్రైనేజీల నిర్మాణం కోసం తవ్విన గుంతల నుంచి వచ్చిన మట్టిని తీసివేయలేక పోవడంతో రోడ్లపైనే పేరుకుపోయింది. దీంతో చినుకులు కురిసినా రోడ్లు బురదగా మారి వాహనదారులు, పాదాచారులు రాకపోకలు సాగించేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ముందే వీరన్నపేటలో వాహనాల రద్దీ ఎక్కువగా ఉందని రోడ్లను వెడల్పు చేస్తే బాగుంటుందని కాలనీవాసులు అంటున్నారు. రోడ్లు వెడల్పు చేయకపోవడంతో కొన్ని చోట్ల లోపలికి సొచ్చుకొని నిర్మాణాలు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ సిబ్బంది పలుచోట్ల రోడ్లను శుభ్రం చేయడం లేదని కాలనీ వాసులంటున్నారు. కాలనీలో చాలా చోట్ల చెత్త డంపులు లేక పోవడంతో ఇళ్లలోంచి వచ్చే చెత్త ఎక్కడ పడితే అక్కడే పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. కనీసం రెండురోజులకోసారైనా పారిశుధ్యచర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

కాలయాపన చేస్తున్నారు



మా కాలనీలో రోడ్లన్నీ గుంతలుగా మారాయి. వర్షం వచ్చిందంటే నీరు చేరి చెరువును తలపిస్తుంది. వాహనాలు వేగంగా వెళ్లినప్పుడు నీళ్ల నేరుగా ఇళ్లలోకి చిమ్ముతున్నాయి. అనేకసార్లు కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లాం. రోడ్లు వేయిస్తామని హామీలిచ్చి 3 నెలలు, 6 నెలల్లో వేస్తామని కాలయాపన చేస్తున్నారు.

\- ఎండీ ఖలీల్, వీరన్నపేట

● రోడ్లను వెడల్పు చేస్తే బాగుంటుంది



పట్టణంలోనే వీరన్నపేట కాలనీ పురాతనమైంది, పెద్దది.కాలనీలోకి వచ్చే వాహనాల రద్దీ ఎక్కువైంది.వాహనాలు ఎక్కువగా రావడంతో రద్దీ ఏర్పడుతోంది. దీంతో ఒక వాహనం వచ్చిన తర్వాత మారో వాహనం వెళ్లాల్సి వస్తోంది. రోడ్లపైన ఉన్న వాటిని తొలగించి వెడల్పు చేస్తే బాగుంటుంది.

\- అర్జున్, వీరన్నపేట

సాగు నీటి సాధన కోసం 28న ధర్నా

- టీజేఏసీ నాయకులు
- మార్నింగ్ వాకర్స్‌కు కరపత్రాల పంపిణీ



కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీజేఏసీ నాయకులు

పాలమూరు: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు సాగునీటి సాధన కోసం 28న నియోజక వర్గకేంద్రంలో చేపట్టనున్న ధర్నాలో అందరూ పాల్గొనాలని టీజేఏసీ ప్రచార కార్యదర్శి కె.బాలకిషX , సాయిబాబా పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం ఆరుగంటలకు మార్నింగ్ వాకర్స్‌ను కలిసి కరపత్రాలు పంచుతూ ప్రచారం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 19 నుంచి 27వరకు జిల్లా వ్యాప్తింగా కరపత్రాలతో ప్రచారం చేపడుతున్నట్లు తెలిపారు. తొమ్మిదిరోజుల పాటు ప్రచారోద్యమం తరువాత 28న నియోజవర్గం కేంద్రాల్లో ధర్నాలు చేపడుతామన్నారు. ప్రజలు, ప్రజా సంఘాల ప్రతినిధులు, విద్యార్థి, యువత అధికసంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

నాలుగో రోజుకు చేరిన సమ్మె

టీడీగుట్ట: గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న మండల సమాఖ్య అకౌంటెంట్స్ కంప్యూటర్ ఆపరేటర్స్, అటెండ ర్లు చేపట్టిన నిరవదిక సమ్మె ఆదివారంతో నాల్గవ రోజుకు చేరింది. పట్టణంలోని టీటీడీ కళ్యాణ మండపం సమీపంలో సమ్మె కొనసాగిస్తున్నారు. ఆదివారం ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌ డ్‌ను కలిసి సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రాన్ని అందజేశారు. యూనియX జిల్లా అధ్యక్షుడు ఫారుక్, నాయకులు కవిత, అరుణ, శంకర్, రాము, కవిత, రాజేశ్వరి, రుక్మిణి, తదితరులు సమ్మెలో పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని ఇస్తున్న యూనియX నాయకులు

పేర్లు నమోదు చేసుకోవాలి

- గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మద్దియాదిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మద్దియాదిరెడ్డి

మహబూబ్‌నగర్ టౌన్: వినాయక చవితి ఉత్సవాలు ఈనెల 25 నుంచి ప్రారంభం కానున్నడంతో విగ్రహాలు ప్రతిష్టించే వారు పేర్లు నమోదు చేసుకోవాలని గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మద్ది యాదిరెడ్డి సూచించారు. ఆదివారం వీహెచX పీ కార్యాలయంలో కమిటీ సమావేశమయింది. ఈ సందర్భంగా మద్దియాదిరెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినాన్ని శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు. నిర్వాహకులు పేర్లు నమోద చేసుకుంటే ఒక క్రమసంఖ్య టోపీలు, కషాయి జెండాలు ఇస్తామన్నారు. సమావేశంలో విశ్వహిందూ పరిషX నాయకులు పలువురు పాల్గొన్నారు.

పూజలందుకుంటున్న బాలాంజనేయస్వామి

భగీరథకాలనీ: పట్టణంలోని వX టౌX పోలీస్‌స్టేషX ఎదురుగా ఉన్న బాలాంజనేయస్వామికి ఏటా శ్రావణమాసం మొదటి రోజు నుం చి అమావాస్య వరకు ప్రతి రోజూ పంచామృతముతో అభిషేకం, రాత్రికి భజనలు చేస్తారు. సోమవారం అమావాస్య సందర్భంగా అభిషేకం నిర్వహించి సాయంత్రం భజన మండలి వారు మంగళ వాయిద్యాలతో అఖండ భజన నిర్వహిస్తారు. మంగళవారం ఉదయం 10గంటలకు పెద్ద మంగళహారతి ఇచ్చి స్వామి వారికి విశేష పూజలు చేస్తారు. అనంతరం అన్నదానం నిర్వహించనున్నారు.



మహబూబ్‌నగర్

తిరుమల	ఫిదా
బాలాజీ	లై
వెంకటాద్రి	ఫిదా
వెంకటేశ్వర గోల్డ్	నేనే రాజు నేనే మంత్రి
శ్రీనివాస	ఆనందోబ్రహ్మ
మహేశ్వరి	ప్రతిక్షణం
శ్రీకృష్ణ	టాయ్‌లెట్

కూరగాయల ధరలు



టమాట	50	క్యాప్సికమ్	48
వంకాయ	34	దొండకాయ	24
చిక్కుడు	40	దోస	20
పచ్చిమిర్చి	40	బిర్నీస్	40
బెండ	24	బీట్‌రూట్	40
బీరకాయ	30	సోరకాయ	16
కాకరకాయ	40	చామగడ్డ	40
చౌళకాయ	24	ఆలుగడ్డ	16
క్యాబేజి	24	కీరదోస	30
క్యారెట్	70	ఉల్లిగడ్డ	30

ఆకుకూరలు

పాలకూర(రూ.5)కు	06 కట్టలు
పుంటికూర(రూ.5)కు	06
గంగవాయి(రూ.5)కు	06
తోటకూర(రూ.5)కు	06
మెంతికూర(రూ.5)కు	06
కోతిమీర(రూ.5)కు	03
పుదీన(రూ.5)కు	04

రైతు బజార్ కూరగాయల ధరలు (నేటి ఉదయం 8గంటల వరకు మాత్రమే)

విద్యుతX అధికారుల నెంబర్లు

ఏఈ టౌన్-1	- 9440813457
ఏఈ టౌన్-2	- 8331044194
ఏఈ టౌన్-3	- 9440813459
ఆప్‌రేషన్ డీఈ మహబూబ్‌నగర్	- 9440813418
ఏడీఈ పట్టణం	- 9440813431
ఎస్‌ఈ కంట్రోల్‌రూమ్	- 9440768928
డీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813416
ఏడీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813425
ఏఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813450
డీఈటీ	- 9440813415
ఎస్‌ఈ మహబూబ్‌నగర్	- 9440813414

హలో.. ఆంధ్రజ్యోతి Hello Andhrajyothy

మీ కాలనీల్లో సమస్యలు ఉన్నాయా.. పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా.. మాకు ఉప్పందించండి..

క్రైమ్, మున్సిపాలిటీ -	99859 21377
విద్యావిభాగం, క్రీడలు -	94411 41359
విద్యుత్, వ్యవసాయం -	94407 19916
వైద్యవిభాగం -	98888 16016
కలెక్టరేట్ -	92478 51278
జడ్పీసెంటర్, ఆర్టీసీ-	94417 40122
భగీరథకాలనీ -	94942 70180
పాలమూరు యూనివర్సిటీ -	81067 53804

మోతీనగర్‌లో బోరుమోటారు ప్రారంభం

మోతీనగర్ (రాజేంద్రనగర్): పట్టణంలోని మోతీనగర్‌లో ఆదివారం ఎమ్మెల్యే శ్రీనివాసగౌడ్ బోరుమోటారును ప్రారంభించారు. తాగునీటి సమస్య అధిగమించేందుకు ఇటీవల బోరు వేశారు. నీళ్లు పడడంతో మోటార్‌ను బిగించగా బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీటి సమస్యను అధిగమించేందుకు అన్ని వార్డుల్లో బోర్లు వేస్తున్నట్లు తెలిపారు. నీటిని దుర్వినియోగంచేసుకోకుండా పొదుపుగా వాడుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాధా, సింగిల్‌విండో చైర్మెన్ కొరమోని వెంకటయ్య, కౌన్సిలర్ ఖాజాపాష, నాయకులున్నారు.

రాజీవ్‌కు ఘన నివాళి



సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు ఒబేదుల్లా

రాజేంద్రనగర్ : సాంకేతిక రంగంలో పెను విప్లవాన్ని తీసుకొచ్చిన దివంగత ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ దేశాన్ని అగ్రగామిగా నిలపడంలో క్రియాశీల పాత్ర పోషించారని డీసీసీ అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. శనివారం రాజీవ్ జయంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.అనంతరం కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. టెక్నాలజీ రంగంలో పెనుమార్పులు తీసుకువచ్చారని, 73వ రాజ్యాంగసవరణ ద్వారా గ్రామసభలకు హక్కులు కల్పించారని పేర్కొన్నారు. స్థానిక సంస్థలను బలోపేతం చేసిన ఘనత రాజీవ్‌కే దక్కిందన్నారు. కార్యక్రమంలో నాయకులు రంగారావు, రాంప్రసాద్, కట్టారవికిషన్ రెడ్డి, వినోద్‌కుమార్, లక్ష్మణ్ యాదవ్, విఠల్‌రెడ్డి, గంజి ఆంజనేయులు, ఖాజపాష, అనంత్ రెడ్డి, పటేల్‌వెంకటేశ్ , నేరుల్‌హుస్సేన్ , అజ్మత్ అలీ, నాగరాజు, శంకర్, కుర్మయ్యగౌడ్, అలీమ్, సుభాష్‌ఖత్రి తదితరులు పాలొన్నారు.

ఆత్మవిశ్వాసంతో ముందడుగు

- వైకల్యంపై విజయం
- వందమందికి ఉపాధే లక్ష్యం
- ఒకప్పుడు ఉద్యోగం కోసం తిరిగా
- ఇప్పుడు సొంతంగా మొబైల్ టిఫిన్ పెట్టా
- నాలుగు చోట్ల 36మందికి ఉపాధి చూపించా
- స్వయం ఉపాధితోనే సంతృప్తి .. సుధాకర్‌రెడ్డి



మొబైల్ టిఫిన్స్ తయారీ చేస్తున్న యువకులు

భగీరథకాలనీ: బీటెక్‌చేసి సింగపూర్‌లో జర్మని కంపెనీలో ఉద్యోగం చేస్తూ జీవనం గడిపాను. అనుకోకుండా రోడ్డు ప్రమాదంలో కుడి కాలు పూర్తిగా విరిగిపోయింది. మూడేళ్లు ఇంటికి పరిమితమయ్యాను. ఆరోగ్యం కోలుకున్నాక మళ్లీ ఉద్యోగం కోసం ప్రయత్నం చేశాను. ఎక్కడ ఉద్యోగ దొరకకపోవడంతో నిరాశ చెందకుండా మొబైల్ టిఫిన్ సెంటర్ ప్రారంభించి కొత్త జీవితాన్ని ప్రారంభించానని అంటున్నారు పట్టణానికి చెందిన యువకుడు సుధాకర్‌రెడ్డి.

పట్టణంలోని మహిళా కళాశాల ముందు గత ఏడాది అక్టోబర్ నెలలో మొబైల్ టిఫిన్ సెంటర్‌ను ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందుతున్నానని సుధాకర్‌రెడ్డి అంటున్నాడు. మొదట్లో ఒక్కడినే పనిచేసుకునే వాడినని ప్రస్తుతం నాలుగు మొబైల్ వ్యాన్లు,నాలుగు ప్రాంతాల్లో ఏర్పాటు చేసి 36మంది యువతకు ఉపాధి కల్పిస్తున్నానన్నారు. వైకల్యం ఉందని నిరాశ చెందకుండా ఆత్మవిశ్వాసంతో మొదట్లో ప్రారంభించిన టిఫిన్ సెంటర్ దినదినాభివృద్ధి చెందడంతో పది మందికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. హైదరాబాద్ వంటి సిటీలో కూడా మొబైల్ టిఫిన్ సెంటర్‌ను ప్రారంభించాలని ప్రణాళిక చేసుకుంటున్నానన్నారు.

100 మందికి ఉపాధి కల్పించాలని ఉంది



ఒకప్పుడు ఉద్యోగం కోసం అనేక చోట్ల తిరిగాను. ప్రస్తుతం మొబైల్ టిఫిన్ సెంటర్ ద్వారా నాతో పాటు 36 మందికి ఉపాధి కల్పిస్తున్నా. చాలాఆత్మతృప్తిగా ఉంది. మరో 100మందికి ఉపాధి అవకాశం కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నా.

- సుధాకర్‌రెడ్డి, మొబైల్ టిఫిన్ నిర్వాహకుడు

పదవుల కోసమే పార్టీని వీడారు

- డీసీసీ అధ్యక్షుడు కొత్వాల్
- కాంగ్రెస్‌లో పలువురి చేరిక


పార్టీలో చేరుతున్న వారిని స్వాగతిస్తున్న ఒబేదుల్లా

రాజేంద్రనగర్: పట్టణానికి చెందిన పలువురు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీలో చేరిన పట్టణానికి చెందిన పలువురిని డీసీసీ అధ్యక్షుడు కండువాలతో స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మున్సిపల్ చైర్మన్ లుగా పనిచేసిన సహదేవ్‌యాదవ్, ముత్యాలప్రకాశ్ హయాంలో ఎలాంటి బేధాభిప్రాయాలు లేకుండా, మతం, వార్డులు చూడకుండా ప్రజల కోసం, సంక్షేమం కోసం పనిచేశారని గుర్తు చేశారు. ఇప్పుడు కొందరు పదవీకాంక్షతో పార్టీలు మారుతున్నారని విమర్శించారు. తామంతా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు నమ్మి లోబడి పనిచేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున నిలబడ్డ వారిని పార్టీ కార్యకర్తలు కష్టపడి గెలిపిస్తే పదవులను కాపాడుకునేందుకు పార్టీని వీడటం దురదృష్టకరమన్నారు. పాలమూరు పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు తమ హయాంలో రూ.72 కోట్లతో కోయిల్‌సాగర్ తాగునీటిపథకాన్ని తీసుకొచ్చామన్నారు. టీఆర్ఎస్ ప్రతి చిన్న విషయాన్ని పెద్దదిగా ప్రచారం చేసుకుంటూ అభివృద్ధి అంతా తామే చేస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కట్టరవికిషన్ రెడ్డి, అధికారప్రతినిధి వినోద్‌కుమార్, నాయకులు రంగారావు, జహీర్ అక్తర్, రాంప్రసాద్, అజ్మత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దుకు సమష్టి పోరాడాలి

- పెన్షన్ అనేది ఉద్యోగి హక్కు
- రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రంపై ఒత్తిడి పెంచుతాం
- రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్



గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, ఉపాధ్యాయులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: సీపీఎస్ రద్దు కోసం ఉద్యోగ, ఉపాధ్యా యులు సమష్టిగా పోరాటం చేయాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే వి. శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. ఆదివారం జిల్లా కేం ద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో జిల్లాలోని ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు సనాతన బాలస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సీపీఎస్ విధానం రద్దు చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయులు చేపట్టిన ఉద్యమానికి తమ మద్దుతు ఎప్పుడు ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పార్లమెంట్‌లో బిల్లు పాస్ చేసే విధంగా కృషి చేస్తామన్నారు. పెన్షన్ అనేది ఉద్యోగి హక్కున్నారు. సమస్యలు ప రిష్కరించుకోవాలంటే పోరాటం తప్ప దన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. అనంతరం సెప్టెంబర్ 1న నిర్వహించనున్న సామూహిక సెలవు లకు సంబంధించిన పోస్టర్‌ను ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం నేతలతో కలిసి ఆ యన ఆవిష్కరించారు. సమావేశంలో టీఎస్ సీపీఎస్ఈఏ ప్రధాన కార్యదర్శి కామర్తె రాజశేఖర్, టీఎన్ జీఓ జిల్లా అ ధ్యక్షులు రామకృష్ణరావు, టీజీఓ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణగౌడ్, బక్క శ్రీనివా స్, టీఎస్‌జీహెచ్ ఎంఏ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ, తాపస్ ప్రధాన కార్యదర్శి సునీల్‌కుమార్, టీఎస్‌పీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి రవికుమార్, డీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, ఆల్‌మెవా నాయకులు మహ్మద్ అయ్యూబ్, బీటీఏ నుంచి చెన్నయ్య, టీపీఆర్‌టీయూ జిల్లా అధ్య క్షుడు దుంకుడు శ్రీనివాస్, టీపీటీఎఫ్ నుంచి మహమూద్, టీటీయూ జిల్లా అధ్యక్షుడు జుర్రునారాయణ, డీఎల్ఎస్ అసోసియేషన్ నాయకులు వెంకట్‌రెడ్డి, టీఐటీఎస్‌జే అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉర్సు ఉత్సవాల పోస్టర్ విడుదల

నారాయణపేట టౌన్ : పట్టణంలోని పీర్ ఉర్సు ఉత్సవా ల వాల్‌పోస్టర్‌ను సజ్జదా నసీన్ సయ్యద్ మొహీన్ బాబా ఆదివారం స్థానికంగా విడుదల చేసి మాట్లాడారు. వచ్చేనెల 3న గంధం, 4న దీపారాధన, 5న జియారత్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ముస్తి షాపత్ అలీ, మహ్మద్ షాకూర్ ఉన్నారు.

నాలుగు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ధన్వాడ : మండలంలోని కిష్టాపూర్‌లో అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను ఆదివారం పట్టుకొని యజమానులపై కేసు నమోదు చేశామని ఎస్సై జానకీ రాంరెడ్డి తెలిపారు. ఇసుక అక్రమ రవాణాపై కఠినంగా ఉంటామన్నారు.

ఘనంగా జల్దిబిందె మహోత్సవం

దామరగిద్ద : శ్రావణ మాసం ముగింపు సందర్భంగా మండలంలోని కాన్ కూర్తిలో వెలిసిన అంబాభవానీకి గ్రామస్థులు ఆదివారం జల్దిబిందె మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా పుర వీధుల గుండా శోభాయాత్ర చేపట్టారు. కార్యక్రమం లో సర్పంచ్ రాజమణి , భీంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'బుడగ జంగాలను ఆదుకోవాలి'

మరికల్ : బుడగ జంగాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రామకృష్ణ అన్నారు. ఆదివారం స్థానికంగా నిర్వహించిన బుడగ జంగాల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా మా బతుకుల్లో మార్పు లేదన్నారు. ప్రభుత్వం బుడగ జంగా లకు ప్రత్యేక పథకాలను ప్రవేశపెట్టాలన్నారు.

పాములతో.. పారాహుషార్

● ఉసురు తీస్తున్న విష సర్పాలు



● వనపర్తి జిల్లాలో 20 రోజుల్లో ఐదుగురి మృతి
● ఇళ్లల్లోకి పాములు చొరబడకుండా జాగ్రత్తలు
● పంట పొలాలకు వెళ్లే రైతులు అప్రమత్తం
● పాముకాటు వేసిన వెంటనే ప్రథమ చికిత్స ముఖ్యం
● నాటు వైద్యులను ఆశ్రయించవద్దు..



మదనాపురం మండలం నర్సింగాపురం గ్రామానికి చెందిన హరికృష్ణ(10), మహేష్(8) ఆదివారం పాముకాటుతో మృతి చెందడంతో.. రోదిస్తున్న కుటుంబ సభ్యులు

వానకాలం వచ్చిందంటే చాలు ఎక్కడ ఉన్న పాములన్ని బయటికి వచ్చి సంచరిస్తుంటాయి. వీటిలో విష సర్పాలు కొన్నే ఉన్నా అవి కాటు వేస్తే ఏ మాత్రం అలసత్వం వహించినా ప్రాణాలు గాలిలో కలుస్తాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వారు వ్యవసాయ పనులు చేసే రైతులు ఎక్కువగా పాము కాటుకు గురవుతున్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 21 జాతుల పాములు ఉండగా.. గతంలో పరిశోధకులు గుర్తించారు. అయితే వీటిలో మన ప్రాంతంలో సంచరించే విషసర్పాలలో ఎక్కువగా నాగు పాము, కట్లపాములు కాగా అక్కడక్కడా రక్తపింజరి కనిపిస్తుంటాయి. ఈ మూడు సర్పాల వల్లే ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని తెలుస్తున్నది. ఇవి కాక విషరహిత సర్పాలైన జర్రిపోతులు ఎక్కువగా కనిపించినా వాటి వల్ల ప్రాణహాని తలెత్తదు.

● వనపర్తి

జాగ్రత్తలు పాటిస్తే ప్రాణహాని ఉండదు....



– డాక్టర్ సదాశివయ్య, వృక్ష శాస్త్ర అధ్యాపకుడు

కాటేసిన పామును గుర్తిస్తే సగం ప్రమాదం తప్పినట్లే. విషసర్పం కాటేస్తే నాటు వైద్యులు మంత్రగాళ్ల వద్దకు వెళ్లకుండా వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్తే ప్రాణహాని ఉండదు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వారికి విష సర్పాల ముప్పు ఎక్కువగా ఉంటుంది. అందుకోసం వారు ఇంటి పరిసరాలలో ఎలాంటి చెత్తచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలి. పడుకొనే ముందు ఇంట్లోకి విషసర్పాలు ప్రవేశించకుండా ఎక్కడైనా రంధ్రాలు ఉంటే గుడ్డలతో మూసి వేయాలి. ఒకవేళ పాముకాటుకు గురైతే ఆ పైభాగంలో గుడ్డతో కట్టి ఆందోళన చెందకుండా వైద్యున్ని సంప్రదించాలి.

20 రోజుల్లో అయిదుగురి బలి...

వనపర్తి జిల్లాలో గడిచిన 20 రోజులలో అయిదు మంది పాముకాటుకు గురై ప్రాణాలు కోల్పోయారు. ఈ నెల 1వ తేదిన మదనాపురం మండల కేంద్రానికి చెందిన మద్దిలేటి (32) ఇంట్లో నిద్రిస్తుండగా పాముకాటుకు గురై ప్రాణాలు కోల్పోయాడు. అలాగే కొత్తకోట మండలం రామనంతపురం గ్రామానికి చెందిన ఫాతిమా(35) ఆమె కుమారుడు చోటు(7) ఈనెల 8వ తేదిన పాముకాటుకు గురయ్యారు. చోటు అదే రోజు మృతి చెందగా ఫాతిమా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తర్వాత మరణించింది. ఒక మదనాపురం మండలం నర్సింగాపురం గ్రామానికి చెందిన హరికృష్ణ(10), మహేష్(8) ఇద్దరు సోదరులు ఆదివారం తెల్లవారుజామున పాముకాటుకు గురై మృత్యువాత పడ్డారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు బాలురు మృతి చెందడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఇలా 20 రోజుల్లో అయిదు మంది పాముకాటుతో మృతి చెందడం జిల్లావాసులందరికి బాధ పెడుతోంది. పాముకాటుకు గురి కాకుండా ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదం నుంచి బయట పడవచ్చు. ముఖ్యంగా పాములు, పొలం గట్టు, కాల్వల పక్కన, పశువుల పాకలు, పొదలు, గడ్డివాములు, పాడుపడ్డ ఇళ్లు, ఇంటి ఆవరణలో నిల్వ ఉంచుకున్న వంట చెరుకు కట్టెలు, పెంటదిబ్బల్లో సంచరిస్తుంటాయి. ఇక పూరిగుడిసెల్లో సైతం పైకి ఎగబాకుతుంటాయి. రాత్రి సమయాల్లో ఎలుకలు, బల్లులు, తొండలు వంటి వాటిని ఆహారంగా తీసుకోవడానికి సంచరిస్తుంటాయి.



ఈ కింది జాగ్రత్తలు పాటించాలి...

● పాముకాటుకు గురి కాకుండా ఉండాలంటే రాత్రి సమయాల్లో నడిచేటప్పుడు తప్పని సరిగా చెప్పులు వేసుకోవాలి. టార్చిలైటు ఉపయోగించాలి.
● పొలాల్లో నడిచేటప్పుడు శరీరం మొత్తం కప్పి ఉంచే దుస్తులను ధరించాలి. చేతికర్రను ఉపయోగించాలి.
● పడుకొనే ముందు పరుపులు, దుప్పట్లు, చాపలు బాగా విదిలించి వేసుకోవాలి. ఆరుబయట నిద్రించరాదు.
● పాములు ఇళ్లలోకి రాకుండా ఉండాలంటే చెత్తాచెదారం. పిచ్చి మొక్కలు లేకుండా చూసుకోవాలి. ఇంటి ఆవరణలో పెరటి చెట్లు ఉంటే వాటి కింద ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి.
● పడుకొనేటప్పుడు కిటికీలు, తలుపులు సందు లేకుండా పూర్తిగా మూసి వేయాలి.
● స్నానపు గదులు లేదా పడక గది నుంచి వెలుపలికి నీరు పోవడానికి రంధ్రాలు ఉంటే గుడ్డలతో మూసెయ్యాలి. పునాదులకు, గోడలకు రంధ్రాలు లేకుండా చూసుకోవాలి. కోళ్లను పెంచుకుంటే పాములు రాకుండా నివారించవచ్చు.

కాటేసినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు...

పాముకాటుకు గురైనప్పుడు కాట్లను బట్టి ఏ పాము కరిచిందో గుర్తు పట్టొచ్చు. విషరహిత పాములు కరిస్తే రెండు లేదా నాలుగు వరసల్లో కాట్లు పడతాయి. విషమున్న పాముకరిస్తే ఈ వరుసలతో పాటు పైన రెండు పెద్ద కాట్లు కనిపిస్తాయి. అర్ధ విష సర్పాల కాట్లు విషరహిత పాములను పోలి ఉంటాయి.
● కాటు వేసిన చోట బ్లేడుతో కోయడం, సూదులతో గుచ్చడం, రక్తాన్ని పీల్చడం వంటివి చేయరాదు.
● కాటు పైభాగాన తాడుతో మరి బిగితుగా కాకుండా ఓ మాదిరిగి కట్టుకట్టాలి.
● పాముకాటుకు గురైన వ్యక్తులు నడవడం, పరిగెత్తడం, పెద్దగా అరవడం, ఏడవడం మత్తు పానీయాలు సేవించడం చేయరాదు.
● ఎట్టిపరిస్థితుల్లోనూ మంత్రగాళ్ల దగ్గరకు వెళ్లరాదు. నాటు మందులు ఉపయోగించరాదు.
● వీలైనంత త్వరగా వాహనంలో సమీపంలో ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించాలి.

ఇక్కడ వెలవెల అక్కడ కళకళ



బోసిపోయిన జూరాల ప్రధాన గేటు

● ఆల్మట్టిలో పూర్తి స్థాయిలో నీరు
● ఆహ్లాదాన్ని పంచుతున్న పార్కు
● జూరాలకు కనిపించని వరద
● పెండింగ్‌లో పార్కు నిర్మాణ ప్రతిపాదనలు
● పట్టించుకోని అధికారులు, పాలకులు

● ఆంధ్రజ్యోతి, గద్వాల

కర్ణాటకలో ఆల్మట్టి డ్యాం నీటితో కళకళలాడుతుండగా ఇక్కడ ఉన్న జూరాలకు మాత్రం చుక్క నీరు విడుదల చేయడం లేదు. దీంతో ఈ ప్రాంత ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. జూరాల ప్రాజెక్టు కింద ఉన్న రైతాంగం సాగు నీటి కోసం, సందర్శకులు ఆహ్లాదం కోసం ఎదురు చూపులకే పరిమితం కావాల్సి వస్తోంది. జూరాల ప్రాజెక్టు కింద ఐదున్నర లక్షల ఎకరాలకు సాగు నీరు సరఫరా చేయాలి. కానీ ప్రాజెక్టు నిండకపోవడం వల్ల చాలా సార్లు రైతులకు సాగునీరు అందక పంటలు ఎండిపోయిన సందర్భాలు ఉన్నాయి. జూరాల ప్రాజెక్టు వద్ద పర్యాటకుల కోసం పార్కుల ఏర్పాటు చేయాల్సి ఉన్నా పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదు. ఆల్మట్టి వద్ద ఉన్న పార్కును చూస్తే బృందావన్ గార్డెన్ ను తలపిస్తోంది. అక్కడ పరిస్థితి అలా ఉంటే ఇక్కడ మాత్రం నీళ్లు లేక, పర్యాటకులకు సరైన సౌకర్యాలు ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

● పురిటిలోనే ప్రతిపాదనలు

జూరాల ప్రాజెక్టు వద్ద పార్కు నిర్మాణానికి 2008లో 25 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. పార్కు నిర్మాణానికి రూ.11.50 కోట్ల నిధులు కూడా కేటాయించారు. జూరాల ప్రాజెక్టు కుడి కాలువ కింద 13 ఎకరాల్లో, ఎడమ కాలువ కింద 12 ఎకరాల్లో పార్కు నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదనలు పంపారు. ఇందుకుగాను కుడి కాలువ కింద 13 ఎకరాలు, ఎడమకాలువ కింద 12 ఎకరాల స్థలాన్ని ఇచ్చారు. 2008లో టెండర్ల ప్రక్రియ సమయంలో ఏం జరిగిందో తెలియదు కాని అప్పటి నుంచి ఇప్పటి వరకు జూరాల ప్రాజెక్టు కింద పార్కు నిర్మాణానికి నోచుకోవడం లేదు. టూరిజం శాఖ కూడా ఇప్పటి వరకు ఈ ప్రాంతానికి వచ్చి పరిశీలించిన పాపానలేదు.

● బృందావన్ గార్డెన్ ను తలపిస్తున్న ఆల్మట్టి పార్కు

ఇదే కృష్ణానదిపై ఉన్న ఆల్మట్టి డ్యాం కింద సుమారు వంద ఎకరాల్లో పార్కులు, నీటి ఫౌంటెన్ లు, బోటింగ్‌లు, అద్భుతమైన కట్టడాలు పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఆల్మట్టి ప్రాజెక్టు పర్యాటక ప్రాంతంగా ఎంతో అభివృద్ధి చెందడంతో నిత్యం వేలాది మంది సందర్శిస్తున్నారు. కర్ణాటక ప్రభుత్వం తీసుకున్న శ్రద్ధ తెలంగాణ ప్రభుత్వం కూడా తీసుకుంటే జూరాల సందర్శకులకు ఆహ్లాదం అందించవచ్చని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

టూరిజం శాఖకు బదిలీ చేశారు

– ఖగేందర్, జూరాల చీఫ్ ఇంజనీర్

గతంలో జూరాల కింద పార్కు నిర్మాణం కోసం ప్రతిపాదనలు తయారు చేశారు. అవసరమైన నిధులు కూడా కేటాయించారు. అప్పట్లో ఏం జరిగిందో తెలియదు కాని ప్రస్తుతం ఈ స్థలాన్ని టూరిజం శాఖ అభివృద్ధి చేస్తుందని చెబుతున్నారు. ఈ విషయంపై మరోసారి పరిశీలన జరిపి పార్కు నిర్మాణానికి కృషి చేస్తాం.



ఆల్మట్టిలో నిండుగా ఉన్న నీరు

రెండ్రోజులన్నారు.. నెలలైనా ఇవ్వడం లేదు



వెన్నచేడ్‌లో సీసీరోడ్లు వేస్తున్న దృశ్యం(ఫైల్)

● సీసీ రోడ్ల బిల్లులు బకాయిలపై బావురుమంటున్న నేతలు
● 1,520 పనులకు రూ.400 కోట్ల నిధులు మంజూరు
● 80 శాతం ఉపాధి, 20 శాతం ఎమ్మెల్యేల డబ్బులతో నిర్మాణం
● జిల్లాలో వందల కోట్ల బకాయిలు
● ఒక్కో చోట ఒక్కో విధంగా మంజూరు

మహబూబ్‌నగర్: ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన సీసీ రోడ్లకు నిధులు రాకపోవడంతో పనులు చేపట్టిన నేతలు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. పథకం కింద గత ఆర్థిక సంవత్సరంలో మహబూబ్‌నగర్ జిల్లాలో పెద్ద ఎత్తున సీసీ రోడ్లు వేశారు. 80 శాతం ఉపాధి, 20 శాతం ఎమ్మెల్యేల నిధులు కలిపి పనులు చేశారు. జిల్లా వ్యాప్తంగా 1,520 పనులకు గాను రూ.400 కోట్ల నిధులను మంజూరు చేశారు. మార్చి 31 నాటికి పనులు పూర్తి చేయాల్సి ఉండడంతో అధికారులు వెంటపడి చేయించారు. 31 లోగా చేయకపోతే నిధులు ల్యాప్స్ అవుతాయనడంతో రాత్రింబవళ్లు కష్టపడి పనిచేశారు. కొన్ని గ్రామాల్లో ఇసుక దొరకక పోతే ఎక్కువ ధర వెచ్చించి మరీ తెచ్చారు. వారంలో గడువు ముగుస్తుందనగా యుద్ధ ప్రాతిపదికన పనులు చేశారు. గ్రామాల్లో సర్పంచ్ తో పాటు చోటా, మోటా కార్యకర్తలకు తలా కొంత పనులు అప్పగించారు. ఒక్కో గ్రామానికి రూ.10-20 లక్షలు మంజూరవగా, కార్యకర్తలను సంతృప్తి పరిచేందుకు ఒక్కొక్కరికి రూ.లక్ష నుంచి రూ.2 లక్షల పనులు అప్పగించారు. పనులు చేసిన వెంటనే డబ్బులు వస్తాయని చెప్పడంతో కార్యకర్తలు అప్పులు చేసి మరీ రోడ్లు నిర్మించారు. ఐదు నెలలు గడుస్తున్నా పూర్తి స్థాయి బిల్లులు రాకపోవడంతో అప్పులకు మిత్తి పెరిగిపోతోందని వాపోతున్నారు. పనులు చేసుకుంటే నాలుగు పైసలు మిగులుతాయనుకున్న కార్యకర్తలు మిత్తి చెల్లించలేక ఇబ్బంది పడుతున్నారు. డబ్బులు మరో విడత కూడా మంజూరైనట్లు అధికారులు చెబుతున్నా, ఇప్పటివరకు విడుదల కాకపోవడంతో కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. కొన్ని మండలాల్లో 25 శాతం, మరొకొన్ని మండలాల్లో 50 శాతం బిల్లులు వచ్చాయి. ఒకే మండలంలో ఒక్కో గ్రామంలో ఒకరకంగా బిల్లులు వచ్చాయి. పనులు ముందు పూర్తి చేసిన వారికంటే వెనుక పూర్తి చేసిన వారికి బిల్లులు రావడం గమనార్హం.

డబ్బులు సకాలంలో ఇవ్వాలి

– నర్సింహులు, సిద్ధోటంసర్పంచు, నవాబ్‌పేట



గ్రామాల్లో అభివృద్ధి పేరుతో కాలనీల్లో సీసీరోడ్లు వేయడం సంతోషంగా ఉంది. కానీ వీటికి సంబంధించిన డబ్బులు రాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సీసీరోడ్లకు సంబంధించిన పెండింగ్ నిధులు వెంటనే విడుదల చేయాలి. నెలలు గడుస్తున్నా డబ్బులు రాకపోవడంతో వడ్డీలు కట్టలేకపోతున్నాం.

వడ్డీలు కట్టలేకపోతున్నాం

– లక్ష్మీనర్సింహ్మారాజు, కొల్లూరు



ఇటీవల ప్రభుత్వం మంజూరు చేసిన సీసీరోడ్ల నిర్మాణాలు పూర్తై ఆరు నెలలు గడుస్తున్నా డబ్బులు పూర్తిస్థాయిలో రాలేదు. దీని వల్ల లక్షలాది రూపాయలకు నెల నెల వడ్డీలు కట్టలేకపోతున్నాం. ప్రభుత్వం ఇప్పటికైనా పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలి. లేదంటే కాంట్రాక్టర్లకు అప్పులే మిగులుతాయి. నిధుల విడుదల సమస్య ఎక్కడ ఉందో గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి.

నెలల గడుస్తున్న బిల్లులు రావడం లేదు

గ్రామాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల మంజూరు చేసిన సీసీ రోడ్ల నిర్మాణాలు పూర్తయినా డబ్బులు ఇంకా మంజూరు చేయడం లేదు. లక్షల రూపాయలు వడ్డీలకు తెచ్చి, పనులు చేశాం. 50 శాతం మాత్రమే డబ్బులు వచ్చాయి. మిగతావి రాలేదు. ఏం చేయాలో అర్థం కావడం లేదు.

– మక్బూద్, యన్మనగండ్ల

30 శాతమే వచ్చింది



గ్రామంలో అందరం కలిసి రూ.15 లక్షల పనులు చేశాం. ఇప్పటివరకు కేవలం రూ.5 లక్షలు మాత్రమే వచ్చాయి. నిధులు వాపస్ పోతాయని అధికారులు ఒత్తిడి తేవడంతో రాత్రింబవళ్లు కష్టపడి పనిచేశాం. పనిచేసిన రెండ్రోజుల్లో బిల్లులు వస్తాయని చెబితే పూర్తి చేసినం. ఇప్పుడు ఐదునెలలైనా సగం బిల్లులు కూడా చెల్లించలేదు.

– గోపాల్, సర్పంచ్, వెన్నచేడ్

అంతా.. అయోమయం

● నేటి నుంచి ప్రథమ సంవత్సరం మెడికల్ తరగతులు ప్రారంభం
● పూర్తికాని వసతి గృహ భవన నిర్మాణాలు ● విద్యార్థుల్లో ఆందోళన
● మల్లగుల్లాలు పడుతున్న ప్రభుత్వ మెడికల్ కళాశాల అధికారులు

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సోమవారం నుంచి ప్రథమ సంవత్సరం తరగతులు ప్రారంభం కానున్నాయి. కానీ వారికి వసతి గృహాల నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. దాంతో అవి పూర్తయ్యే వరకు విద్యార్థులకు ఇబ్బందులు తప్పేలా లేవు. జిల్లాలో మెడికల్ కళాశాల గత ఏడాది ప్రారంభమైంది. ప్రథమ సంవత్సరం విద్యార్థులు ద్వితీయ సంవత్సరంలోకి అడుగుపెట్టనున్నారు. కొత్తగా ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం ఈనెల 5న కౌన్సెలింగ్ నిర్వహించారు. మొదటి విడత కౌన్సెలింగ్‌లో విద్యార్థులు మహబూబ్‌నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాలను ఎంపిక చేసుకున్నారు. మొత్తం 132 మంది కళాశాలను అప్షన్ పెట్టుకొని ఇక్కడ జాయిన్ అయ్యారు. అందులో ముగ్గురు విద్యార్థులు నాన్ లోకల్ కింద ఆంధ్ర కళాశాలకు వెళ్లిపోయారు. దీంతో మూడు సీట్లు ఖాళీ అయ్యాయి. ఆ తర్వాత మరికొంత మంది స్లైడింగ్‌లో రావడం, వెళ్లిపోవడం చేస్తున్నారు. మొత్తంగా ఆగష్టు 30 నాటికి ఈ కౌన్సెలింగ్ ఉండడంతో మిగిలిన సీట్లు కూడా భర్తీ అయ్యే అవకాశం ఉంది. ఇక్కడ 150 సీట్లు ఉన్నాయి.

నేటి నుంచి తరగతులు ప్రారంభం

గతేడాది ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఈనెల 17 నుంచి పరీక్షలు ప్రారంభమయ్యాయి. దీంతో వాళ్లు ద్వితీయ సంవత్సరంలోకి వెళ్తారు. కొత్తగా ప్రథమ సంవత్సరంలోకి ప్రవేశాలు పొందిన వారికి నేటి నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి. మొదటి 10 రోజులు ఓరియెంటేషన్ తరగతులను నిర్వహించనున్నారు. ఆ తర్వాత థియరీ తరగతులు ప్రారంభం అవుతాయి. వీళ్లంతా ఇక్కడే ఉండి తరగతులకు హాజరు కావలసి ఉంటుంది.

పూర్తికాని వసతి గృహ నిర్మాణాలు

రెండో బ్యాచ్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభం కావడంతో ఖచ్చితంగా వారు ఉండేందుకు వసతి గృహాలు అవసరం. కానీ కళాశాల ప్రాంగణంలో నిర్మిస్తున్న హాస్టల్ నిర్మాణం ఇంకా పూర్తికాలేదు. ప్రస్తుతం ప్లాస్టింగ్ పనులు కొనసాగుతున్నాయి. వాస్తవానికి నిర్మాణాలు చేపడుతున్న కాంట్రాక్టరుకు సెప్టెంబర్, అక్టోబర్ వరకు భవనాలు పూర్తిచేసి అప్పగించాలని అగ్రిమెంట్‌లో ఉంది. అంతలోపే విద్యార్థులు వచ్చేశారు. దాంతో 150 మంది విద్యార్థులకు ఈ రెండు నెలలు కష్టాలు తప్పేలా లేవు. కనీసం బయట హాస్టల్ లోనైనా ఉందామంటే అంతమందికి సరిపడ హాస్టళ్లు కూడా జిల్లా కేంద్రంలో లేవు. అంతేకాకుండా విద్యార్థులు కళాశాలకు రావడానికి కూడా రవాణా సౌకర్యం భారంగానే అవుతుంది. ఈనేపథ్యంలో మెడికల్ కళాశాల అధికారులు ఏం నిర్ణయం తీసుకుంటారోననే ఆందోళన పరిస్థితులు నెలకొన్నాయి.

మల్లగుల్లాలు పడుతున్న అధికారులు

ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఎక్కడ వసతి కల్పించాలి? వారికి ఇబ్బందులు కలగకుండా ఎలా చూడాలనే దానిపై మెడికల్ కళాశాల అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. ప్రస్తుతం ప్రథమ సంవత్సరం పరీక్షలు రాస్తున్న విద్యార్థుల హాస్టల్‌లోనైనా ఉంచుదామంటే వారికి సెప్టెంబర్ చివరి వరకు పరీక్షలు ఉన్నాయి. అప్పటి వరకు ఎక్కడైనా హాస్టల్‌లో ఉంచుదామంటే అందుకు సంబంధించిన అద్దె చెల్లించడం, మెస్, రవాణా వంటి ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఉంది. ఏది ఏమైనా విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత మెడికల్ కళాశాల అధికారులపై ఉంది.

బయట హాస్టల్ తీసుకోవలసిందే

ప్రథమ సంవత్సరం విద్యార్థులకు వసతి గృహ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసేందుకు కాంట్రాక్టరుపై ఒత్తిడి తెస్తున్నాం. ఈ నెల రోజులు కొంత ఇబ్బందులు ఉంటాయి. వారే స్వంతంగా బయటి హాస్టల్ తీసుకోవాల్సిందే. కొంతమంది జిల్లా కేంద్రానికి చెందినవారు ఉండడంతో వారి బంధువుల వద్ద సర్దుబాటు చేసుకునే అవకాశం ఉంది. ఈనెలాఖరు నాటికి విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పిస్తాం.

– డా. సునందిని, మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్

జంబ్లింగ్ వర్డ్స్

1. WLKA ▸ ....
2. NGKI ▸ ....
3. DMBU ▸ ....
4. MEUT ▸ ....

జంతర్‌మంతర్

1. ద్భుఅతం ▸ ....
2. తణంక్ష ▸ ....
3. త్తిడిఒ ▸ ....
4. సంవికా ▸ ....

చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ వేలులో లేను
యతిలో ఉన్నా కానీ గతిలో లేను
సందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

మనం ఉన్నతంగా ఎదగడానికీ, నష్టపోవడానికీ కారణం మన ఆలోచనలే.

రోబోల రికార్డ్ బ్రేక్ డ్యాన్స్

రోబో స్టెప్పు వేస్తే.. అదిరి పోతుంది కదూ! మరి ఒకేసారి వెయ్యికి పైగా రోబోలు కదం తొక్కితే.. డ్యాన్సులు చేసి అదరగొడితే అద్భుతం కదా! ఒకే సైజులోని రోబోలన్నీ కాలంలో ఒకే రీతిలో డ్యాన్స్ చేసి 'గిన్నిస్ పుటల్లో' స్థానం పొందాయి.

సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి పరిచిన 1069 రోబోలు విభిన్నంగా డ్యాన్స్ చేసి చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రపంచ రికార్డును సాధించి గిన్నిస్ పుటలకెక్కాయి. డబ్ల్యు.ఎల్ ఇంటిలెజెంట్ టెక్నాలజీ కంపెనీ లిమిటెడ్ వీటిని రూపొందించింది. 'వన్ గ్రూప్ కంట్రోల్ సిస్టమ్' ప్రోగ్రామ్ ఆధారంగా ఇవి ఏకకాలంలో డ్యాన్స్ చేశాయి. చిందులతో కదం తొక్కిన ఆ రోబోల పేరు 'దోబి'. చైనాలో గతంలో జరిగిన బీర్ ఫెస్టివల్ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో 1007 రోబోలు బ్రేక్ డ్యాన్స్ చేసి గిన్నిస్ రికార్డు సృష్టించాయి. ఆ రికార్డును 'దోబి' రోబోలు ప్రస్తుతం బద్దలుకొట్టాయి. ఈ దోబి రోబోల ఎత్తు - 47.3 సెంటీమీటర్లు. ఇవి పాటలు పాడటంతో పాటు, ఫుట్‌బాల్ కూడా ఆడతాయి. కుంగ్‌ఫూ కూడా చేయడం విశేషం. వీటి డ్యాన్సింగ్ వీడియోను యూట్యూబ్‌లో గంట వ్యవధిలోనే లక్షల మంది చూశారు.

మీకు తెలుసా?

షాంఘై ఎక్స్‌పో పార్క్‌లో గత సంవత్సరం జరిగిన 'ఫ్రాన్స్ నేషనల్ పెవిలియన్ డే'లో సందర్శకులను అలరించేందుకు నిర్వాహకులు 20 రోబోలతో డ్యాన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాదు వాటితో సాకర్ కూడా ఆడించారు.





'రోబో' స్టెప్పుల రికార్డు

ప్రభుదేవా డ్యాన్స్ మెరుపులు, చిరంజీవి స్టెప్పులు అందరికీ తెలుసు. మరి చిందులేసే రోబోలు తెలుసా? చైనా కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా 540 రోబోలు ఒకే వేదికపై డ్యాన్సులు చేసి అలరించాయి. అంతేకాదు ప్రపంచంలోనే అత్యధిక మంది వీక్షించిన టీవీ ప్రోగ్రామ్‌గా అది రికార్డులకెక్కింది. రోబోలు చిందేస్తుంటే 26 డ్రోన్లు ఆ నృత్యాన్ని వీడియో తీశాయి. చైనా సెంట్రల్ టెలివిజన్ (సీసీటీవీ) ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేయగా 70 కోట్ల మంది వీక్షించటం విశేషం. ప్రపంచంలోనే అత్యధిక ప్రజలు చూసిన కార్యక్రమంగా రోబో డ్యాన్స్ నిలిచింది. సాహిత్యాన్ని, సంగీతాన్ని అనుసరించి కొరియోగ్రాఫర్లు డ్యాన్స్ కంపోజ్ చేస్తారు. అదే విధంగా రోబోలు సంగీతానికనుగుణంగా నృత్యం చేసేలా వీటిని రూపొందించారు. ప్రతి రోబోలో 16 స్టీరింగ్ ఇంజిన్లు ఉన్నాయి. మానవుడి తల, కాళ్లు, చేతులు ఏ విధంగా అయితే కదుపుతారో అదే విధంగా రోబోలు కదలడానికి వీలుగా ఈ స్టీరింగ్ ఇంజిన్స్ ఉపయోగపడతాయి.

రోబోట్‌డ్యాన్స్

రోబోలను ఇమిటేట్ చేస్తూ చేసే డ్యాన్సే 'రోబోట్ డ్యాన్స్'. మైఖేల్ జాక్సన్ తో ఈ డ్యాన్స్ బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. 'డ్యాన్సింగ్ మెషిన్' పాటలో - మైఖేల్, తన సోదరులతో కలిసి 'రోబోట్ డ్యాన్స్' చేశారు. 'బిల్లి జీన్' అనే పాటలో కూడా 'రోబోట్ డ్యాన్స్' చేసి అలరించాడు.


మెల్‌బోర్న్ యూనివర్సిటీలో 'రోబోగాల్స్' అనే బృందం, 318 మంది 'రోబోట్ డ్యాన్స్' చేసి వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం పొందారు.

ఔనా!



వాసన పసిగట్టే శక్తి శునకాల కన్నా, చీమలకే ఎక్కువ.

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్

అప్పారావు : ఏరా! వెళ్లినప్పుడు నాలుగు గంటల్లో విజయవాడ వెళ్లావు కదా! వచ్చేటప్పుడు ఎనిమిది గంటలు పట్టిందేం?

సుబ్బారావు : కారు తయారు చేసిన వెధవ ఎవడో గానీ, ముందుకు వెళ్లడానికి నాలుగు గేర్లు ఇచ్చాడు. వెనక్కి రావడానికి రెండు గేర్లు మాత్రమే ఇచ్చాడు రా!

అప్పారావు : !!!!!!!!!

టంగ్ ట్విస్టర్స్

1. Upper roller lower roller Upper roller lower roller. ..
2. Swan swam over the sea,
   Swim, swan, swim!
   Swan swam back again
   Well swum, swan!
3. I saw a saw that could out saw any other saw I ever saw.

చుక్కలు కలపండి



మీకు తెలుసా?



ప్రపంచంలో రెండు శాతం మందికి మాత్రమే ఆకుపచ్చ రంగు కళ్లు ఉంటాయి.

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. WALK 2. KING 3. DUMB 4. MUTE
జంతర్‌మంతర్ : 1. అద్భుతం 2. తక్షణం 3. ఒత్తిడి 4. వికాసం
చెప్పగలరా? : పాయసం

RAGHUVARAN IS BACK

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి


70 ఎంఎం ఎ/సి
ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

- సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
- లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
- జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
- ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
- రాధిక ఎ/సి - కాప్రా
- శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- షా షహెన్‌షా ఎ/సి చింతల్
- మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
- ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
- ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
- సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
- ఫోరం మాల్ - కూకట్‌పల్లి
- జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
- ఎం.పి మాల్ - కాచిగూడ
- బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
- లియోనియో - శామీర్‌పేట్
- మంజీరా మాల్ - కూకట్‌పల్లి
- CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
- మంత్రామాల్ - అత్తాపూర్
- కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
- మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
- మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
- ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
- సినీటౌన్ ఎ/సి - మియాపూర్
- విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
- శ్రీదేవిమాల్ - హన్మకొండ
- ఉషాప్రసాద్ - నిజామాబాద్
- ప్రతిమ ఎ/సి - కరీంనగర్
- ఎస్2 సినిమాస్ - వరంగల్

మరియు మీ అభిమాన థియేటర్లలో GLOBAL CINEMAS

వినాయక చవితి శుభాకాంక్షలతో... "పెళ్ళిచూపులు" ఫేమ్ "విజయ్ దేవరకొండ" నటించిన **YOUTHFUL ENTERTAINER**

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల



శ్రీమయూరి

70 ఎంఎం ఎ/సి
ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

- సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
- లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
- జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
- ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
- రాధిక ఎ/సి - కాప్రా
- శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- షా షహెన్‌షా ఎ/సి చింతల్
- మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
- ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
- ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
- సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
- ఫోరం మాల్ - కూకట్‌పల్లి
- జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
- ఎం.పి మాల్ - కాచిగూడ
- బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
- లియోనియో - శామీర్‌పేట్
- మంజీరా మాల్ - కూకట్‌పల్లి
- CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
- మంత్రామాల్ - అత్తాపూర్
- కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
- మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
- మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
- ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
- సినీటౌన్ ఎ/సి - మియాపూర్
- విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
- శ్రీదేవిమాల్ - హన్మకొండ
- ఉషాప్రసాద్ - నిజామాబాద్
- ప్రతిమ ఎ/సి - కరీంనగర్
- ఎస్2 సినిమాస్ - వరంగల్

తారకరామా 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
సత్యం 70 ఎంఎం ఎ/సి - అమీర్‌పేట్
శ్రీదేవి/శ్రీలత కాంప్లెక్స్ ఎ/సి - ఆర్.సి.పురం
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి

- అలంకార్ - లంగర్‌హౌజ్
- సెన్సేషన్ ఇన్‌సోమియా - ఖైరతాబాద్
- రామకృష్ణ - అబిడ్స్
- సూపర్ ఎ/సి - బాలాపూర్
- శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
- రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్
- శ్రీరామా - బహదూర్‌పుర
- సాయిరంగా - మియాపూర్
- వైజయంతి - నాచారం
- BR హైటెక్ - మాదాపూర్
- విమల్ ఎ/సి - బాలానగర్
- శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ
- ఈశ్వర్ - అత్తాపూర్
- మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
- సంతోష్ - ఇబ్రహీంపట్నం
- రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు
- శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్

మరియు మీ అభిమాన థియేటర్లలో KFC ENTERTAINMENT

విజయవంతమైన 2వ వారం



ASIAN LAKSHMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
ASIAN SPP MULTIPLEX - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
ASIAN అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
ASIAN RADHIKA కాప్రా 10.30,1.25,7.25,10.30
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
ASIAN CINE SQUARE - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 11.15,6.15
PRASADS 10.45,2.30,5.00,7.30,10.30
PVR INORBIT MALL 10.20,1.30,4.40,7.50,11.00
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
PVR CENTRAL MALL ఎ/సి - 10.20,1.30,7.50,11.00
PVR FROUM MALL 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
INOX GVK 11.15,1.00,4.10,7.25,10.40
INOX 10.50,12.55,4.00,7.05,10.10
BIG Cinemas AMEERPET 10.10,4.00,7.10,10.20
BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30
Cinépolis KUKATPALLY 11.10,1.50,4.30,7.15,10.25
Cinépolis CCPL - MALKAJGIRI 10.10,1.15,4.20,7.25,10.30
Cinépolis ATTAPUR 10.40,1.40,4.20,7.40,10.30
TIVOLI SECUNDERABAD ఎ/సి - 1.20,7.00,10.15
Cine Planet కోంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
MIRAJ CINEMAS 11.30,2.30,8.00,11.00
T ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
BVK MULTIPLEX LB NAGAR 11.00,4.30,7.30,10.00
ASIAN - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
S2 CINEMAS - వరంగల్ 12.45,3.55,7.05,10.15
SVC ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

శాంతి 70 - నారాయణగూడ
11.15,2.15,6.00,9.00

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారద 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ ఇస్నాపూర్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

ఈ నెల 25న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	ASIAN CINEPRIDE లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట	ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
BIG Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్	Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
BIG Cinemas SHAMEERPET లియోనియో - శామీర్‌పేట్	BVK MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి	ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	INDRA CINEMAS స్వప్నమాల్ ఎ/సి - బీదర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	మరియు మీ అభిమాన థియేటర్లలో

నేడే చూడండి



తెలుగు వెర్షన్

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్ | తిరుమల - కరీంనగర్ | ఆదిత్య 70 ఎంఎం - ఖమ్మం

ఇంగ్లీష్ వెర్షన్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
11.00,2.00,6.00,9.00

ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్ 10.45,1.00,3.15,5.30,11.00	సినీపోలీస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.30,2.10,4.55,7.40,10.20	సినీటౌన్ ఎ/సి - మియాపూర్ 11.30AM & 6.30PM
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.00,1.35,2.55,4.50,7.45,10.40	సినీపోలీస్ మంత్రమాల్ - అంత్తాపూర్ 11.40,2.00,4.55,7.25,9.45	టివోలీ సినిమాస్ - సికింద్రాబాద్ 11.00AM & 4.30PM
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,1.40,5.00,10.20	సినీపోలీస్ సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 12.00,2.20,4.55,7.50,9.50	ఏషియన్ ఎంక్యూబ్ - అత్తాపూర్ 11.00AM & 7.45PM
పివిఆర్ ఇనx ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,2.25,7.40,10.30	బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట 11.30,5.00,10.50PM	ఏషియన్ సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 1.50 & 10.40PM
పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 1.35 & 8.00PM	బిగ్‌సినిమాస్ లియోనియో - శామీర్‌పేట్ 12.00,5.20,10.40PM	ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట 2.30 & 9.20PM
ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్ 10.35,2.10,5.30,7.45,11.00	మీరజ్ శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.10,7.50,10.30PM	ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ
ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ 10.20,3.05,8.00,10.20	సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 11.00AM & 10.25PM	ఏషియన్ గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
		ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

హిందీ వెర్షన్:

సంతోష్ 70 ఎంఎం - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15
శ్రీరామా ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

ఇంద్ర స్వప్న మాల్ - బీదర్ | ముక్తా ఎ2 సినిమాస్ - గుల్బర్గా | శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గా | మీరా సినిమా - గుల్బర్గా

A WARNER BROS. PICTURES RELEASE

తొమ్మిదేళ్ల తర్వాత గోల్డ్ కప్ పోటీలకు

జిల్లా నుంచి ప్రాతినిథ్యం

- మొహినుద్దౌలా గోల్డ్ జిల్లా క్రికెట్ క్రీడాకారుల ఎంపిక
- ఎంపికైన షాఖీర్‌ఖాX , ఖయ్యూంలకు మహబూబ్‌నగర్ క్రికెట్ అసోసియేషX కార్యదర్శి రాజశేఖర్ ఆధ్వర్యంలో అభినందన



గోల్డ్ కప్ పోటీలకు ఎంపికైన షాఖీర్‌ఖాX , ఎండీ ఖయ్యూంలను అభినందిస్తున్న హెచX సీఏ కార్యదర్శి రాజశేఖర్

మహబూబ్‌నగర్ క్రీడలు : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషX ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఆల్‌ఇండియా కోరమాండల్ కింగ్ మొహినుద్దౌలా గోల్డ్ కప్ పోటీలు ఈ నెల 22నుంచి 31వరకు నిర్వహించనున్నారని, ఈ సిరీస్‌లో తెలంగాణ కాంపైయిండ్ జట్టు తరపున ఆడేందుకు మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఇద్దరు క్రీడాకారులు ఎంపికయ్యారని మహబూబ్‌నగర్ క్రికెట్ అసోసియేషX ఉమ్మడి జిల్లా కార్యదర్శి రాజశేఖర్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎంపికైన షాకీరఖాX , ఎండీ ఖయ్యూంలను పూలమాల, శాలువాలతో అభినందించి బ్యాట్‌లను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్ల క్రితం ఈ పోటీలకు జిల్లాకు చెందిన క్రీడాకారులు ఎంపికయ్యారని గుర్తు చేశారు. ఇన్నేళ్లకు మళ్లీ గోల్డ్ కప్‌కు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. వీరిద్దరు మంచి ప్రతిభ కనబర్చి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ మ్యాచX లో 100 పరుగులు చేసిన, 5 వికెట్లు తీసి ప్రతిభ కనర్చిన డీహెచX సీఏ మంచి గుర్తింపు వస్తుందని వెల్లడించారు. ఉపాధ్యాయులు ఉదేశX కుమార్, ఫిజికల్ డైరెక్టర్, సలహాదారు టి.సురేష్‌కుమార్‌లు మాట్లాడుతూ క్రికెట్ టోర్నీలో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలో జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు. ఇందుకు సంబంధించి పది జట్లు ఈ పోటీల్లో పాల్గొంటాయని వెల్లడించారు. గ్రూప్ (ఏ) తరపున జిల్లా క్రికెట్ క్రీడాకారులు ఆడుతారని తెలిపారు. ఈ నెల 22 నుంచి 31 వరకు ఈ మ్యాచX లు జరుగుతాయని వెల్లడించారు. కార్యక్రమంలో కోచX లు అబ్దుల్లా, కిష్టయ్య, మన్నX లతోపాటు క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

చిరుతల కలకలం

- చాకలిపల్లిలో చిరుత దాడిలో ఆవు, మేక మృతి

జడ్చర్ల: జడ్చర్ల మండలం శంకరాయపల్లితండాకు వెళ్లే దారిలోని కొంగళిజంగయ్యకు చెందిన మామిడితోటలో చిరుతలు కలకలం రేపాయి. జడ్చర్ల నుంచి మహబూబ్‌నగర్‌కు వెళ్లే ప్రధాన రహదారి నుంచి శంకరాయపల్లితండా వెళ్లే దారిలో ప్రధాన రహదారికి, జడ్చర్ల పట్టణానికి కూత వేటు దూరంలో ఉన్న మామిడితోటలో ఇటీవలే ఫారం పాండ్‌ను నిర్మించారు. ఫారంపాండ్‌లో ఉన్న నీటిని తాగడానికి శనివారం రాత్రి చిరుతలు వచ్చి ఉంటాయని కొంగళి జంగయ్య అనుమానం వ్యక్తం చేశారు. గతనెల 31న సైతం అదే ప్రాంతంలో ఒక చిరుత సంచరించి, ఫారంపాండ్ నిర్మాణంలో ఉపయోగించిన కవరును ధ్వంసం చేసింది. తాజాగా రెండు చిరుతలు సంచరించినట్లుగా, అందులో ఒకటి పెద్దది, మరొకటి చిన్నవి సంచరించినట్లుగా ఆనవాళ్లున్నాయి. దీంతో పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. రెండురోజుల్లో



చిరుత అడుగు జాడలు

వాటిని పట్టుకోనున్నట్లు అధికారి కురుమూర్తి తెలిపారు.

నవాబ్‌పేట: మండలంలోని చాకలిపల్లి గ్రామంలో మరోసారి పులి పంజా విసిరింది. పంచాయతీ పరిధిలోని నూర్‌సాబ్‌గడ్డ తండావాసి దామ్లానాయక్‌కు చెందిన పశువు, మేక తండా సమీపంలోని అడవిలో శనివారం తప్పిపోయాయి. ఆదివారం సాయంత్రం కొండగట్టు సమీపంలో పశువు, మేక మృతదేహాలు కన్పించాయి. అయితే తరచు చాకలిపల్లి గ్రా మంపై చిరుత దాడి చేస్తుండడంతో స్థానిక గిరిజనులు ఆందోళన చెందుతున్నారు.

గత పాలకుల నిర్లక్ష్యం వల్లే పనుల్లో జాప్యం

- అవగాహన రాహిత్యంతోనే ప్రభుత్వంపై విమర్శలు
- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి

మిడ్జిల్: ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసి కొందరు, పనులపై అవగాహన లేక మరికొందరు విమర్శలు చేస్తున్నారని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్లే ప్రాజెక్టులన్ని పెండింగ్‌లో ఉన్నాయని, టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ప్రాజెక్టుల పనులను వేగవంతం చేశామని అన్నారు. మండలంలోని చిల్వేర్ గ్రామ పంచాయతీ రెడ్డిగూడ శివారులో దుందుబీవాగుపై నిర్మిస్తున్న ఎంజీకేఎల్‌ఐ అక్విడేట్ పనులను ఆదివారం ఆయన పరిశీలించారు. దుందుబీవాగుపై నిర్మిస్తున్న అక్విడేట్ పనులను వారంరోజుల్లో పూర్తిచేయాలని, ఆవంచ బ్రిడ్జి నిర్మాణాన్ని ఈ నెల చివరినాటికి పూర్తిచేయాలని లేకపోతే బిల్లులు నిలిపివేస్తామని అధికారులను హెచ్చరించారు. అక్కడినుంచే ఆ



ఆక్విడేట్ పనులను పరిశీలిస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి

యన కాంట్రాక్టర్‌తో ఫోన్ లో మాట్లాడారు. ఆ తర్వాత అక్కడే ఉన్న కేఎల్‌ఐ డిప్యూటీ లోకిలాల్, మధుకాన్ డైరెక్టర్ మహమ్మద్‌షఫీ, ఏపీఎం మురళికృష్ణలతో పనుల గురించి మాట్లాడారు. మంత్రి వెంట జడ్పీటీసీ హైమావతిబాల్‌రెడ్డి, ఎంపీపీ దీపాగోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గిరినాయక్, ఎంపీటీసీ సురేందర్ గౌడ్, నాయకులు ఉన్నారు.

సంగంబండ రిజర్వాయర్‌లో

లక్ష చేపలు మృతి

పరిశీలించిన మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్

మక్తల్: మండలంలోని సంగంబండ రిజర్వాయర్ కింద ప్రధాన కాల్వ వెంట దాదాపు లక్ష చేపలు చనిపోయాయి. కృష్ణానది నుంచి నీటిని ప్రధాన కాల్వల ద్వారా సంగంబండ రిజర్వాయర్‌కు నింపుతున్న తరుణంలో రిజర్వాయర్ నుంచి లక్షలాది చేపలు ఎదురెక్కిపోయి చనిపోయాయన్నారు. చనిపోయిన చేపలను మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ కోళ్ల వెంకటేష్ మత్స్యశాఖ సంఘం సభ్యులతో కలిసి ఆదివారం వాటిని పరిశీలించారు. చనిపోయిన చేపలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వెంకటేష్ వెంట నాయకులు చంద్రశేఖర్, తిరుపతి నర్సిములు, అంజయ్య ఆచారి, కావలిశ్రీహారి, మామిళ్ల కిష్టప్ప, రవిశంకర్‌రెడ్డి, శ్రీనివాసులు, శ్రావణ్‌కుమార్, మూర్తి, పృథ్వీరాజ్ తదితరులున్నారు.

కష్టపడి చదివితేనే మంచి ఫలితం

- నీట్ పరీక్ష శిక్షణ నిపుణుడు నకిరెకంటి శ్రీనయ్య
- విద్యార్థులకు మెరుగైన శిక్షణ ఇస్తున్నాం
- రిషి అకాడమీ చైర్మన్ చంద్రకళవెంకట్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: విద్యార్థులు అనుకున్న లక్ష్యం కోసం ఇష్టంతో కష్టపడి చదివితే మంచి ఫలితం వస్తుందని, తాము ఎంచుకున్న లక్ష్యం కోసం ఇష్టపడి చదవాలని నీట్‌పరీక్ష శిక్షణ నిపుణుడు నకిరెకంటి శ్రీనయ్య అన్నారు. రిషి మెడికల్, ఐఐటీ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని సుదర్శన్ కన్వెన్షన్ హాల్‌లో నీట్-2018 పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు శ్రీనయ్య ముఖ్య అతిథిగా హాజరై, పలు అంశాలపై విద్యార్థులకు అవగా హన కల్పించారు. నీట్ పరీక్ష రాసే విద్యార్థులు ఇప్పటి నుంచే ప్రతి సబ్జెక్టును క్షుణ్ణంగా చదవాలని సూచించారు. ముఖ్యంగా భౌతిక, రసాయన శాస్త్రాలలో ఎక్కువ మార్కులు సాధించే విధంగా విద్యార్థులు దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు పరీక్షలకు ఎలా ప్రిపరేషన్ అవుతున్నారన్నదానిపై ఎప్పటికప్పుడు గమనించాలని సూ



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న శ్రీనయ్య

చించారు. అకాడమీ డైరెక్టర్ చంద్రకళవెంకట్ మాట్లాడుతూ తాము ప్రారంభించిన మొదటి ఏడాదిలోనే మెరుగైన ఫలి తాలు సాధించామన్నారు. కార్యక్రమంలో అకాడమీ సలహాదారు ఎస్.వెంకటయ్య, డైరెక్టర్ కృష్ణారావు, ప్రవీణ్, ప్రైవేటు స్కూల్స్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ అకాడమీ ఇన్‌చార్జి వేణు, ఆదర్శ కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎత్తిపోతలను సాధించుకుందాం

- అందుకోసం పార్టీలకతీతంగా పోరాటం చేద్దాం..
- పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ రాఘవాచారి
- షాద్‌నగర్‌లో పీఎల్ఐ ప్రచారోద్యమ కరపత్రాల విడుదల
- హాజరైన మాజీ ఎమ్మెల్యేలు, సీపీఎం, సీపీఐ పార్టీల నాయకులు



షాద్‌నగర్‌లో ప్రచారోద్యమ కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు

షాద్‌నగర్ టౌన్: పాలమూరు జిల్లా వాసుల గొంతు ఆరిపోకుండా.. రైతులకు సాగు కోసం నీరు అందేవిధంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల సాధనకు పార్టీలకు అతీతంగా ఉద్యమం కొనసాగించాలని పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ రాఘవాచారి పిలుపునిచ్చారు. పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో స్థానిక శివదత్తా గార్డెన్స్‌లో ఆదివారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యేలు బక్కని నర్సింహులు, చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, సీపీఎం, సీపీఐ నాయకులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ప్రచారోద్యమ కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం రాఘవాచారి మాట్లాడారు.

నీళ్ల కోసం, నిర్వాసితుల కోసం గత కొన్నేళ్లుగా పోరాటం చేస్తున్నా ప్రభుత్వంలో చలనం లేదని అన్నారు. నల్గొండ జిల్లాకు న్యాయం చేస్తూ పాలమూరు జిల్లాకు మాత్రం ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తోందని ఆరోపించారు. జూరాల ప్రాజెక్ట్ నుంచి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఫేజ్-1గా చేపట్టాలని, శ్రీశైలం ప్రాజెక్ట్ నుంచి చేపట్టిన భాగాన్ని ఫేజ్-2గా కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగం చేసి భూముల ముంపును నివారించి రైతులకు కాపాడాలని డిమాండ్ చేశారు. పాలమూరు పథకంలో నార్లాపూర్ నుంచి డిండి పేరిట నీరు తరలించే పథకాన్ని వెంటనే ఆపాలని అన్నారు. నిర్మాణం చివరి దశలో ఉన్న కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ పథకాలు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణాకు కేటాయింపున్న కృష్ణా నది నీటిని రాష్ట్రంలో మళ్లీ పంచి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు న్యాయమైన వాటా ఇవ్వాలని పేర్కొన్నారు. చేవెళ్ల నుంచి గోదావరి నీటిని షాద్‌నగర్ నియోజకవర్గంలోని లక్ష్మీదేవిపల్లికి తీసుకురాగల అవకాశాలను పరిశీలించాలని కోరారు. ఈనెల 28న జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో చేపట్టే ఉద్యమంలో పార్టీలకు అతీతంగా ప్రతిపక్షాల ప్రజాప్రతినిధులు, నేతలు పాల్గొని ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని కోరారు.

మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ ప్రభుత్వం కృష్ణా, గోదావరి నీటిని అధికంగా నల్గొండ జిల్లాకు అందించేలా కృషి చేస్తున్నదని, వెనుకబడిన పాలమూరు జిల్లా రైతుల గోసను దృష్టిలో ఉంచుకుని పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని వెంటనే చేపట్టి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం మాటలతో మోసం చేస్తున్నదని, మోసపూరిత మాటలు ఆపి పాలమూరు జిల్లాకు నీటి వాటాను విధిగా కేటాయించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ గతంలోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రూ.10 వేల కోట్లతో పూర్తయ్యే ఈ పథకం సర్వే నిమిత్తం రూ.6 వేల కోట్లను విడుదల చేసిందని గుర్తుచేశారు. ఈ పథకంలో భాగంగా లక్ష్మీదేవిపల్లిని ఆపేస్తే షాద్‌నగర్ ప్రాంతానికి నీరు రాదని, నల్గొండ జిల్లాకు డిండి ద్వారా నీరు అందించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆపాలని డిమాండ్ చేశారు. అనంతరం సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎన్.రాజు, సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు బుద్దుల జంగయ్యలు మాట్లాడారు. సమావేశంలో వేదిక రాష్ట్ర కోశాధికారి టీజీ.శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యుడు రవీంద్రనాథ్, వైస్ ఎంపీపీ నరేందర్‌రెడ్డి, పార్టీల నాయకులు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, యాదవాచారి, బాబర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.